# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

1.2.2026 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 204 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







# అది చట్టవ్యతిరేకం!

## సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘన అది



- అయినా మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు
- ఏసీపీకి తనను విచారించే అధికారమే లేదు
- నేటి విచారణకు అందుబాటులో ఉంటా..
- జూబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ సీఎం కేసీఆర్ లేఖ

**హైదరాబాద్, జనవరి 31:** జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో

మిగతా 2 లో

## పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం

- ఎక్స్ వేదికగా మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

4

## కేసీఆర్‌ను నోటీసుల పేరుతో వేధింపులు

నేడు తెలంగాణలో నిరసనలకు కేసీఆర్ పిలుపు

# రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

- గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు
- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- కాంగ్రెస్ నేతలకు రేవంత్ సూచన



మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. 2




# నేడు పార్లమెంట్ ముందుకు బడ్జెట్

## ఉదయం 11 గంటలకు ప్రవేశ పెట్టనున్న నిర్మలమ్మ

## ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. 4

# చర్లపల్లి వద్ద విషాద ఘటన

తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య..

రైలుకింద పడి బలవన్మరణం 2





## అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

ఈయూతో ఒప్పందంతో దేశానికి మేలు

అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం

వాణిజ్య మంత్రి పియూష్

.. వివరాలు 4లో



# కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

ఆరు లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు 2

# ప్రజాస్వామ్యానికి యువతే పునాది

రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ 3

ఘనంగా విజన్ యూత్ గ్రాండ్ ఫినాలే

విద్యార్థులు రూపొందించిన 'వైట్ పేపర్'కు ప్రశంసలు



# గోదావరి పుష్కరాలకు సిద్ధం కావాలి

- పుష్కర ఘాట్లు, రహదారులు, దేవాలయ వసతులపై ప్రత్యేక దృష్టి
- విజన్-2047 లక్ష్య సాధనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి : సీఎస్ కే. రామకృష్ణారావు

3






# గద్దెలు వీడిన అమ్మవార్లు

- చిలకలగుట్టకు సమ్మక్క..
- కన్నెపల్లికి సారలమ్మ..
- జయజయధ్వానాలతో వీడ్కోలు
- ఇళ్లకు పయనమైన భక్తులు
- ముగిసిన రెండేళ్ల నిరీక్షణ
- నాలుగు రోజుల్లో 2 కోట్ల మందికి పైగా దర్శనం

2

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర శనివారం రాత్రి అత్యంత వైభవంగా, భావోద్వేగభరితంగా ముగిసింది. మూడు రోజులుగా గద్దెలపై కొలువై కోట్లాది మంది పూజలందుకున్న వనదేవతలు తిరిగి వనప్రవేశం చేశారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు నిర్వహించిన ఈ క్రతువుతో మేడారం అడవి ఆధ్యాత్మిక శోభతో పులకించింది.





# గద్దెలు వీడిన అమ్మవార్లు

## చిలకలగుట్టకు సమ్మక్క.. కన్నెపల్లికి సారలమ్మ..

## జయజయధ్వానాలతో వీడ్కోలు.. ఇళ్లకు పయనమైన భక్తులు

**మేడారం, జనవరి 31:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర శనివారం రాత్రి అత్యంత వైభవంగా, భావోద్వేగభరితంగా ముగిసింది. మూడు రోజులుగా గద్దెలపై కొలువై కోట్లాది మంది పూజలందుకున్న వనదేవతలు తిరిగి వనప్రవేశం చేశారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు నిర్వహించిన ఈ క్రతువుతో మేడారం అడవి ఆధ్యాత్మిక శోభతో పులకించింది. శనివారం సాయంత్రం గద్దెలను శుభ్రం చేసి సంప్రదాయ పూజలు నిర్వహించిన అనంతరం, రాత్రి 7 గంటలకు దేవతల వనప్రవేశ కార్యక్రమం ప్రారంభమైంది. గిరిజన వాయిద్యాల చప్పుళ్లు, కొమ్ముబూరల శబ్దాలు, శివసత్తుల పూనకాల మధ్య సమ్మక్క తల్లిని చిలకలగుట్టకు సాగనంపారు. 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ' అంటూ భక్తులు కన్నీటి పర్యంతమవుతూ తల్లులకు వీడ్కోలు పలికారు. సమ్మక్క చిలకలగుట్టకు చేరుకోగా, సారలమ్మ కన్నెపల్లికి, గోవిందరాజు కొండాయికి, పగిడిద్దరాజు పూనుగొండ్లకు పయనమయ్యారు. ఈ వేడుకలో మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ ఏడాది జాతరకు సుమారు రెండు కోట్ల మందికి పైగా భక్తులు తరలివచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కేవలం తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి, తల్లులకు నిలువెత్తు బంగారం (బెల్లం), చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజున మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్, హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తదితర ప్రముఖులు తల్లులను దర్శించుకున్నారు. దర్శనం సాఫీగా సాగినా, తిరుగు ప్రయాణంలో భక్తులకు కష్టాలు తప్పలేదు. లక్షలాది మంది ఒక్కసారిగా వాహనాల్లో బయలుదేరడంతో మేడారం రహదారులన్నీ స్తంభించిపోయాయి. గంటల తరబడి బస్సుల కోసం, ట్రాఫిక్ క్లియర్ అవ్వడం కోసం భక్తులు రోడ్లపైనే వేచి ఉండాల్సి వచ్చింది. రవాణా ఏర్పాట్లు మెరుగ్గా ఉన్నా, భక్తుల రద్దీ ఊహించని స్థాయిలో ఉండటంతో ప్రయాణం నరకప్రాయమైందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా, తల్లుల ఆశీస్సులు పొందామన్న తృప్తితో భక్తులు "మళ్లీ జాతరకు మళ్లీ వస్తాం తల్లీ" అంటూ భారమైన హృదయంతో ఇళ్లకు పయనమయ్యారు.

# కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

## ఏటీఎం వద్ద ఆరు లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు



**హైదరాబాద్, జనవరి 31 :** కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ. 6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీపీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం



**హైదరాబాద్, జనవరి 31:** శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు శనివారం మధ్యాహ్నం భారీగా విదేశి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసిన అధికారులు వారి వద్ద నుంచి రూ. 9.5 కోట్ల విలువైన 27 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీ బ్యాగుల్లో ఉంచి తరలిస్తుండగా పట్టుకున్నారు. నలుగురు విదేశాల నుంచి వచ్చిన నలుగురితో పాటు గంజాయిని తీసుకు వెళ్లేందుకు వచ్చిన మరో ముగ్గురిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# అది చట్టవ్యతిరేకం!

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు. 'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం..

- కేసీఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 31 :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

## నేడు తెలంగాణలో నిరసనలకు పిలుపు

హైదరాబాద్, జనవరి 31: సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కేసీఆర్‌ను వేధిస్తున్నందుకు నిరసనగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు నేతలు నిరసన ప్రదర్శనలు చేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రమంతటా శాంతియుతంగా ఆందోళనలకు దిగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని సూచించారు. నిరసనల్లో భాగంగా ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించనున్నాయి. నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నారు. ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయనున్నారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా చేయాలని, పోలీసులతో ఘర్షణలు వద్దని సూచించారు.

# రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

- గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు
- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- కాంగ్రెస్ నేతలకు రేవంత్ సూచన



**హైదరాబాద్, జనవరి 31:** మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జులకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# చర్లపల్లి వద్ద విషాద ఘటన

## తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య.. రైలుకింద పడి బలవన్మరణం



**హైదరాబాద్, జనవరి 31:** నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవారుజామున చర్లపల్లి – ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కావాలి

- పుష్కర ఘాట్లు, రహదారులు, దేవాలయ వసతులపై ప్రత్యేక దృష్టి
- విజన్-2047 లక్ష్య సాధనకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- సీఎస్ కే. రామకృష్ణారావు



**హైదరాబాద్, జనవరి 31:** వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు సమగ్రంగా సిద్ధమవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనపై తక్షణమే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గోదావరి నది తీరంలో 69 ప్రాంతాల్లో 74 పుష్కర ఘాట్లను గుర్తించినట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు. శనివారం సచివాలయంలో విజన్‌ఉ2047 లక్ష్య సాధనలో భాగంగా రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, రవాణా, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి, వేములవాడ, ధర్మపురి వంటి ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న వసతులు, పారిశుద్ధ్యం, భద్రత, దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, తాగునీరు, టాయిలెట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో గ్రామస్థాయి నుంచే క్రీడా ప్రతిభను గుర్తించి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా క్రీడల అభివృద్ధికి యువతను మరింత ఆకర్షించే విధానాలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, మరమ్మత్తులకు పెద్దపీట వేయాలని, గ్రామీణఉ పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రోడ్ల పనులు వేగవంతం చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు, భవన నిర్మాణాలు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని, వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి యువతే పునాది



- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఘనంగా 'ఐవిజన్ యూత్ పార్లమెంట్-2025' గ్రాండ్ ఫినాలే
- మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు
- విద్యార్థులు రూపొందించిన 'వైట్ పేపర్'కు ప్రశంసలు



**హైదరాబాద్, జనవరి 31:** పాఠశాల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, పౌర బాధ్యతలపై అవగాహన పెంచే లక్ష్యంతో నిర్వహించిన 'ఐవిజన్ యూత్ పార్లమెంట్-2025' గ్రాండ్ ఫినాలే శనివారం బంజారాహిల్స్‌లోని బీజేఆర్ భవన్‌లో వైభవంగా జరిగింది. హైదరాబాద్ జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. యూత్ పార్లమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు కేవలం విద్యార్థులు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును నిర్ణయించే నాయకులు, విధానకర్తలని కొనియాడారు. 2047 లక్ష్యంగా విద్యార్థులు రూపొందించిన 'వైట్ పేపర్' భవిష్యత్ తరాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాల్లో 80 శాతం మంది బాలికలు పాల్గొనడం చూస్తుంటే, దేశంలో మహిళా సాధికారత ఒక నిశ్శబ్ద విప్లవంలా సాగుతోందని వ్యాఖ్యానించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలు, ప్రజా సమస్యలపై అవగాహన ఉండాలని పిలుపునిచ్చారు. యూత్ పార్లమెంట్, మాక్ అసెంబ్లీ వంటి కార్యక్రమాలు శాసన ప్రక్రియలపై ప్రాయోగిక జ్ఞానాన్ని అందిస్తాయని, ఇలాంటి పోటీలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. తరగతి గదులను ప్రజాస్వామ్యానికి జీవంత ప్రయోగశాలలుగా మార్చాలనే ఉద్దేశంతోనే 'ఐవిజన్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. 6 నుంచి 11వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో 183 ప్రభుత్వ, 50 ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 2,000 మంది విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐక్షణ గ్రూప్ ప్రతినిధులు, రోటరీ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ బడ్జెట్‌కు ఆమోదం

## రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన

## ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం



**హైదరాబాద్, జనవరి 31:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్‌ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్‌ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్‌ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్‌ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

# కరీంనగర్ మేయర్ సీటు మాదే

## కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా



**కరీంనగర్, జనవరి 31:** కరీంనగర్ మేయర్‌తో పాటు మూడు చైర్మన్ పీఠాలు తమవేనని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంచార్జ్‌లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు సమావేశంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం. గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం. గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లుటిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం. తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. తప్పుడు ప్రచారాలు నమ్మకండి. డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలిపించండి' అని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగింది. శనివారం డివిజన్ల వారీగా వచ్చిన నామినేషన్లను వేరు చేసి ఒక్కొక్కటిగా రిటర్నింగ్, సహాయ అధికారులు పరిశీలించారు. మొత్తం 1,257 నామినేషన్లు వచ్చాయి. దీనికి 736 మంది దరఖాస్తు చేశారు.



# బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

## గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి

## అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత

## మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 31:** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ట్యాపింగ్ చేయమని ఏ సీఎం చెప్పరు

## ఫోన్ ట్యాపింగ్ పేరుతో రేవంత్ వేధింపులు

## బీఆర్‌ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్



**సిద్దిపేట, జనవరి 31:** రాజకీయ నేతలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం లేదని బీఆర్‌ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపిఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ నెంబర్లు ఇచ్చి ట్యాప్ చేయమని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరని అన్నారు. రేవంత్ రెడ్డి అసలు సమస్యలను పక్కదారి పట్టించడం కోసం ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ పేరుతో రెండేళ్ల నుంచి బీఆర్‌ఎస్‌పై వేధింపులు కొనసాగుతున్నాయి. తెలంగాణలో సమస్యలను పక్క దారి పట్టించి.. అలీబాబా 40దొంగలు తరహాలో కాంగ్రెస్ నాయకులు అనేక కుంభకోణాలు చేస్తున్నారు. బీఆర్‌ఎస్ నాయకుల గొంతు నొక్కడం కోసం సిట్ పేరిట కుట్రలు కొనసాగుతున్నారు. రాజకీయ నాయకులకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం ఉండదు. 1875లోనే ట్యాపింగ్‌పై చట్టం వచ్చింది.ఏ ముఖ్యమంత్రి కూడా ట్యాపింగ్ చేయమని ఎవరికి చెప్పరు. ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసం సిట్ వేశారు. విచారణ జరుగుతున్న క్రమంలో వ్యక్తిగత హననం చేసేలా మీడియాకి లీకులు ఇస్తున్నారు. కాంగ్రెస్ కుట్రల నుండి కేసీఆర్ తెలంగాణ తేవడమే నేరమా?. రేవంత్ రెడ్డి కక్షతోనే కేసీఆర్‌కి నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారు. రాష్ట్ర మంత్రులు సమ్మక్క సారలమ్మ జాతరకి రమ్మని ఎర్రవెల్లికి వెళ్ళి ఆహ్వానిస్తారు. కానీ, పోలీస్ అధికారులు నంది నగర్ ఇంటి వెళ్లి నోటీసులు ఇస్తారు. ఇది దుర్మార్గమైన చర్య. ప్రతీకార వాంఛతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. ఎలక్షన్ అఫిడవిట్‌లో హరీష్ రావు అడ్రస్ సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్ ఇంటి అడ్రస్‌కి నోటీస్ ఇచ్చారు. కేసీఆర్‌కి మాత్రం హైదరాబాద్‌లో నోటీస్ ఇచ్చారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు శిక్ష వేయడం ఖాయం అని ఘాటు విమర్శలు చేశారు.

# బంతిపూల వనంలో గంజాయి మొక్కలు

## దేవాలయ ప్రాంగణలంలో పెంచుతున్న పూజారి

**సంగారెడ్డి, జనవరి 31:** ఆయన ఒక పూజారి. అయితేనేం...ఏకంగా బంతిపూల వనంలో గంజాయి మొక్కులు పెంచాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ బంతిపూల వనంపై రైడ్ చేసి పట్టుకున్నారు. బంతి మొక్కల నడుమ ఉన్న గంజాయి మొక్కలను చూసి ఖంగుతి న్నారు. ఆ గంజాయి మొక్కలు అన్నింటినీ పీకి విలువ కట్టారు. వాటి విలువ సుమారుగా రూ.70 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని దేవాలయం ప్రాంగణంలోగల బంతిపూల మొక్కల్లో పూజారి ఈ గంజాయి మొక్కలను పెంచారు.






సంపాదకీయం

# బడ్జెట్ అంటేనే..
## పన్నులు, రాయితీలు.. కోతలు!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉ ంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉ ంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉ దయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉ ంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

# నేడు పార్లమెంట్ ముందుకు బడ్జెట్

- 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం
- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు



**న్యూఢిల్లీ, జనవరి 31 :** కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉ పయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

## ఈయూతో ఒప్పందంతో దేశానికి మేలు

అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం : వాణిజ్య మంత్రి పియూష్



**న్యూఢిల్లీ, జనవరి 31:** ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం పన్నుల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు. ఇయుతో భారత్ కుదుర్చుకున్నది మంచి ఒప్పందం. ఈ ఒప్పందం విషయంలో మేము చాలా చురుగ్గా పాల్గొన్నాము. ఈ ఒప్పందం విషయంలో ఇరుపక్షాలు సంతృప్తి చెందాయి. ఈ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుందో తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. ÷ూగా, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా.. అమెరికాతో ఒప్పందం విషయంలో కానీ.. ఆ దేశంతో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు కానీ ఏమీ లేవని నేనకుటున్నాను. కానీ ప్రస్తుతం మేము అమెరికాతో ఒప్పందం చేసుకోకూడదని అనుకుంటున్నాము. ఆ దేశంతో ఒప్పందం ముగించాలనే ఆలోచిస్తున్నాము అని గోయల్ అన్నారు. ÷నడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఏడాది మార్చిలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కెనడాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశముందని గోయల్ తెలిపారు.



# డిపాజిట్లను, ఈక్విటీలను ఒకే రకంగా చూడాలి

పన్నుల సమానత్వం పాటిస్తే మంచిది: ఎస్‌బీఐ చీఫ్

**ముంబయి, జనవరి 31:** బ్యాంకు డిపాజిట్లు, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ల నుంచి వచ్చే రిటర్నులపై పన్ను విషయంలో సమానత్వం ఉండాలని ఎస్‌బిఐ ఛైర్మన్ కోరారు. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. మంబయిలో జరిగిన ఓ బ్యాంక్ ఈవెంట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌కు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పొదుపు సాధనాల విషయంలో ప్రపంచంలో ఎక్కడా అసమానతలు లేవని, భారత్‌లోనూ ఇదే విధానం ఉండాలన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై పన్ను శ్లాబు ప్రకారం 30 శాతం వరకు పన్ను పడుతోంది. అదే లిస్టెడ్ ఈక్విటీలపై లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద రూ.1.25 లక్షలు దాటాక 12.5 శాతం, షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌పై 15-20 శాతం మాత్రమే పన్ను పడుతోంది. ఈ కారణంగానే మదుపుదారులు ఎక్కువ రిటర్నుల కోసం ఈక్విటీ మార్కెట్లవైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుముఖం పడుతున్నాయని, రుణాల జారీకి నిధుల కొరత ఏర్పడుతోందని బ్యాంకర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈక్విటీ, బ్యాంకు డిపాజిట్లను ఒకే విధంగా పరిగణించాలని శ్రీనివాసులు శెట్టి కోరారు. ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్లకు గతంలో ఇచ్చిన పన్ను ప్రోత్సాహకాలు అప్పటి పరిస్థితులకు సరైనవే.. కావొచ్చని, ఇప్పుడు ఈక్విటీ మార్కెట్లపై ఆసక్తి పెరిగిన నేపథ్యంలో ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

# బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

మరోమారు అమెరికాకు తప్పని షట్‌డౌన్



**వాషింగ్టన్, జనవరి 31:** అమెరికా ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రితో ముగియడంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచి పోనున్నట్లు అంతర్జాతీయ మీడియా శనివారం వెల్లడించింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించడంలో కాంగ్రెస్ విఫలం కావడంతో ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ లోకి వెళ్లిపోయింది. 2026 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఆమోదించడానికి అర్ధరాత్రి వరకూ గడువు ఉన్నా.. ఆ లోపు దాన్ని కాంగ్రెస్ ఆమోదించలేకపోయింది. ఈ నేపథ్యంలో నిర్ణీత గడువును కాంగ్రెస్ దాటవేయడంతో ప్రభుత్వం శనివారం పాక్షికంగా షట్ డౌన్ అయింది. దీంతో పలు సేవలు నిలిచిపోబోతున్నాయి. షట్‌డౌన్ స్వల్పకాలికంగా ఉ ండవచ్చని సెనేటర్లు చెబుతున్నారు. మరోవైపు గడువుకు ముందు బడ్జెట్ పై ఎలాంటి ఒప్పందం కుదరకపోవడంతో, తాత్కాలిక లేదా పూర్తి-సంవత్సర నిధుల చర్యను కాంగ్రెస్ ఆమోదించే వరకు కీలకం కాని పలు ప్రభుత్వ కార్యకలాపాల్ని నిలిపేస్తున్నారు. సభ తిరిగి సమావేశం అయ్యాక సెనేట్ మద్దతు ఉన్న ఒప్పందాన్ని ఆమోదించడానికి తగినంత మద్దతును కూడగట్టడానికి చట్టసభ సభ్యులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ?. అమెరికాలో దాదాపు మూడో వంతు ప్రభుత్వ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రక్షణను నిర్వహించే అనేక ఏజెన్సీలలో షట్‌డౌన్ చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విభాగాలు రాత్రికి రాత్రే షట్‌డౌన్ ప్రణాళికలను అమలు చేయడం ప్రారంభించాలని భావించాయి. కానీ ఇది తాత్కాలికమేనన్న అంచనాలతో ఆ ప్రతిపాదన విరమించుకున్నాయి. వచ్చే వారం ప్రారంభంలో కాంగ్రెస్ ఊహించిన విధంగా ప్యాకేజీని ఆమోదిస్తే, కొన్ని రోజుల్లో నిధుల పునరుద్ధరణ ఉంటుందని అంచనా వేస్తున్నారు. షట్‌డౌన్ కొనసాగితే మాత్రం పదివేల మంది ప్రభుత్వ కార్మికులు జీతం లేని సెలవును ఎదుర్కోవలసి రావచ్చు, లేదా నిధులు అందేవరకు జీతం లేకుండా పని చేయాల్సి రావచ్చు.

# కివీస్‌పై భారత్ ఘన విజయం





తిరువనంతపురంలోని గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరిగిన ఐదవ, చివరి టీ20 మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత విజయం సాధించింది. పర్యాటక న్యూజిలాండ్ జట్టుపై 46 పరుగుల తేడాతో గెలుపొంది, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1 తేడాతో సొంతం చేసుకుంది. బ్యాటింగ్‌లో ఇషాన్ కిషన్, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ చెలరేగడంతో భారత్ భారీ విజయాన్ని నమోదు చేసింది.

**4-1తో సిరీస్ కైవసం**

**ఇషాన్ కిషన్ మెరుపు సెంచరీ.. అర్ష్‌దీప్ ఐదు వికెట్లు**

**న్యూజిలాండ్‌పై 46 పరుగుల తేడాతో గెలుపు**

**తిరువనంతపురం, జనవరి 31:** టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 271 పరుగుల భారీ స్కోరు సాధించింది. యువ ఓపెనర్ ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగి, కేవలం 43 బంతుల్లోనే 103 పరుగులు చేసి తన తొలి టీ20 అంతర్జాతీయ సెంచరీని నమోదు చేశాడు. ఆయన ఇన్నింగ్స్‌లో 10 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. కిషన్‌కు తోడుగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 30 బంతుల్లో 63 పరుగులు, హార్దిక్ పాండ్యా 17 బంతుల్లో 42 పరుగులతో రాణించడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఇన్నింగ్స్ చివరి బంతికి శివమ్ దూబే సిక్సర్ కొట్టి ఇన్నింగ్స్‌ను ఘనంగా ముగించాడు.

### పోరాడి ఓడిన కివీస్

అనంతరం 272 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌట్ అయింది. కివీస్ ఓపెనర్ ఫిన్ అలెన్ 38 బంతుల్లో 80 పరుగులు చేసి భారత బౌలర్లపై విరుచుకుపడి ఒంటరి పోరాటం చేసినా, ఇతర బ్యాటర్ల నుంచి అతనికి సరైన సహకారం లభించలేదు. భారత బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తన బౌలింగ్‌తో మ్యాజిక్ చేశారు. 4 ఓవర్లలో 51 పరుగులు ఇచ్చినప్పటికీ, కీలకమైన 5 వికెట్లు పడగొట్టి కివీస్ నడ్డి విరిచారు. అక్షర్ పటేల్ కూడా 3 వికెట్లతో రాణించారు. విశాఖపట్నంలో జరిగిన నాలుగో టీ20లో ఓటమి చవిచూసినా, చివరి మ్యాచ్‌లో బౌన్స్ బ్యాక్ అయిన భారత జట్టు.. 2026 టీ20 ప్రపంచ కప్‌నకు తమ సన్నాహాలు బలంగా ఉన్నాయని చాటిచెప్పింది. మెరుపు సెంచరీ సాధించిన ఇషాన్ కిషన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

## టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో పాకిస్థాన్‌ను ఆడుకున్న ఇండియా

### నెట్టింట వైరల్ అవుతున్న స్టార్ స్పోర్ట్స్ వీడియో

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** క్రికెట్ ప్రపంచంలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటేనే పూనకం. గ్రౌండ్‌లో బంతి పడకముందే సోషల్ మీడియాలో యుద్ధం మొదలైపోతుంది. తాజాగా ఫిబ్రవరి 15న జరగబోయే హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం స్టార్ స్పోర్ట్స్ వదిలిన ఒక వీడియో ఇప్పుడు నెట్టింట మంట పుట్టిస్తోంది. ఈ మధ్యకాలంలో యాడ్స్, ప్రోమోలతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చేస్తున్న అతికి మన వాళ్లు గట్టి కౌంటర్ ఇచ్చారు. స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసిన లేటెస్ట్ టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో మన యూట్యూబర్ అభిషేక్ మల్హాన్ పాకిస్థాన్ అభిమానిని ఓ రేంజ్‌లో ట్రోల్ చేశారు. మన జెర్సీలు వేసుకున్న ఫ్యాన్స్‌తో కలిసి అభిషేక్ వేసిన సెటైర్లు వైరల్ అవుతున్నాయి. భారత్ మీద గెలవడం మీవల్ల కాదులే అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ వీడియో పాత మౌకా యాడ్స్‌కి పర్ఫెక్ట్ రివెంజ్ అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రీసెంట్ రికార్డులు చూస్తే పాకిస్థాన్ పరిస్థితి దారుణంగా ఉంది. ఇటీవల జరిగిన ఆసియా కప్‌లో భారత్ ఏకంగా మూడుసార్లు ఆ జట్టును చిత్తుగా ఓడించింది. గత 15 ఏళ్ల రికార్డ్స్ పరిశీలిస్తే.. రెండు జట్ల మధ్య జరిగిన 32 మ్యాచ్‌ల్లో ఇండియా ఏకంగా 24 సార్లు గెలిచి ఆధిపత్యం ప్రదర్శించింది. ఎప్పుడో అరుదుగా పాకిస్థాన్ గెలిస్తే అది అప్సెట్ కింద లెక్కే తప్ప వారి డామినేషన్ ఎక్కడా కనిపించడం లేదని విశ్లేషకులు అంటున్నారు. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. టీమిండియా తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న యూఎస్‌ఏతో ఆడనుంది. ఈ టోర్నీలోని ప్రతీ ఇండియన్ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుండగా, టాస్ 6:30 గంటలకు పడుతుంది.



## టీ20 వరల్డ్ కప్‌కు కమ్మిన్స్ దూరం

### గాయంతో వైదొలిగిన స్టార్ పేసర్

### తుది జట్టులో రెండు మార్పులు

### కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

**సిడ్నీ, ఫిబ్రవరి 1:** భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న టీ20 ప్రపంచ కప్ 2026 ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియా జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్, మాజీ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ గాయం కారణంగా మెగా టోర్నీ నుంచి వైదొలిగాడు. వెన్నునొప్పితో (లంబర్ స్ట్రెస్ ఇంజురీ) బాధపడుతున్న కమ్మిన్స్ టోర్నీ సమయానికి కోలుకుంటారని భావించి తొలుత ప్రాథమిక జట్టులో ఎంపిక చేశారు. అయితే అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో తాజాగా ప్రకటించిన తుది జట్టులో అతడిని తప్పించారు.



### రెండు మార్పులు

జనవరి 31తో జట్టు మార్పులకు గడువు ముగియడంతో క్రికెట్ ఆస్ట్రేలియా తుది జట్టును ప్రకటించింది. ఇందులో పాట్ కమ్మిన్స్‌తో పాటు మాథ్యూ షార్ట్‌ను కూడా తప్పించారు. వీరి స్థానంలో మ్యాట్ రెన్‌షా, బెన్ డ్వార్షుయిస్‌లకు చోటు కల్పించారు. కమ్మిన్స్ లాంటి అనుభవజ్ఞుడు లేకపోవడం జట్టుకు లోటే అయినప్పటికీ మిచెల్ మార్ష్ నాయకత్వంలోని ఆసీస్ జట్టు పటిష్టంగానే కనిపిస్తోంది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానుండగా ఆస్ట్రేలియా గ్రూప్-డీలో ఉంది. లీగ్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో జరగనున్నాయి.

### ఆస్ట్రేలియా టీ20 జట్టు ఇదే..

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, కూపర్ కనోలీ, బెన్ డ్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, ట్రావిస్ హెడ్, జోష్ హేజిల్ వుడ్, నాథన్ ఎల్లిస్, జోష్

## ఆస్ట్రేలియా ఓపెన్ క్వీన్ రైబకినా

### సబలెంకాపై ప్రతీకారం.. కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్.. హోరాహోరీ పోరులో విజయం

మెల్‌బోర్న్, ఫిబ్రవరి 1: ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్థాన్ స్టార్ ఎలైనా రైబకినా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో టాప్ సీడ్, వరల్డ్ నెంబర్ వన్ అరీనా సబలెంకాపై 6-4, 4-6, 6-4 తేడాతో విజయం సాధించి ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అద్వితీయమైన ప్రదర్శనతో సబలెంకాకు షాకిచ్చిన ఐదో సీడ్ రైబకినా కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడింది. మొత్తంగా ఆమెకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ కాగా, గతంలో 2022లో వింబుల్డన్ టైటిల్ గెలిచింది. తాజా విజయంతో 2023 ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో సబలెంకా చేతిలో ఎదురైన పరాజయానికి రైబకినా ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. సుమారు 2 గంటల 18 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన రైబకినా 37 నిమిషాల్లోనే 6-4తో గెలిచింది. రెండో సెట్‌లో సబలెంకా పుంజుకోవడంతో పోరు హోరాహోరీగా మారింది. 55 నిమిషాల పోరాటం తర్వాత 6-4తో సబలెంకా రెండో సెట్ కైవసం చేసుకుంది. దీంతో మ్యాచ్ నిర్ణయాత్మక మూడో సెట్‌కు దారితీసింది. మూడో సెట్‌లో ఒక దశలో 0-3తో వెనుకంజలో నిలిచిన రైబకినా, నేలకు కొట్టిన బంతిలా పుంజుకుంది. వరుస గేమ్‌లు గెలిచి 46 నిమిషాల్లో సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఈ సీజన్‌లో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ఫైనల్ చేరిన సబలెంకా విజయాల పరంపరకు రైబకినా బ్రేక్ వేసింది. ఓటమిని తట్టుకోలేక సబలెంకా కన్నీటి పర్యంతమైంది.

### భారీ ప్రైజ్‌మనీ

విజేతగా నిలిచిన రైబకినాకు రూ.25 కోట్ల 25 లక్షల రూపాయల ప్రైజ్‌మనీ లభించింది. ఈ గెలుపుతో ఆమె తన కెరీర్ బెస్ట్ ర్యాంకింగ్ నెంబర్ 3కి చేరుకోనుంది. 2001, 2002 ఆస్ట్రేలియా ఓపెన్ ఛాంపియన్ జెన్నిఫర్ కాప్రియాటి చేతుల మీదుగా రైబకినా టైటిల్ అందుకుంది.






# పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా

## భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేక మైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియా లో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది. ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

## నటి శృతిహాసన్ భావోద్వేగం

కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.



# మరోమారు జంటగా శివాజీ, లయ

## నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.





# చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు

## తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు



చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉ ఒదనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమిందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారు-ణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.



# శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

## తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా

టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్ట్స్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉ ఒదనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంట్టంల్గ÷న్మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుగుతోంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ ఆదివారం 01 ఫిబ్రవరి 2026



## పీపుల్స్ యువసేన యూత్ ఆవిష్కరణ

**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో జాతీయ క్రీడా శిక్షకులు మేకల సంజీవరావు నేతృత్వంలో యువతలో సామాజిక బాధ్యత, సేవా దృక్పథంతో "పీపుల్స్ యువసేన యూత్" (రిజి. నెం. 892/2025) అసోసియేషన్ ఏర్పాటు చేయబడింది. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి ఆవరణలో శనివారం విమలక్క చేతుల మీదుగా అసోసియేషన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఘనంగా ఆవిష్కరించారు. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం పీపుల్స్ యువసేన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేకల సంజీవరావు పేర్కొన్నారు, యువసేన సభ్యులు తమ జ్ఞానాన్ని సేవా కార్యక్రమాల ద్వారా వినియోగించి, రానున్న కాలంలో ధర్మారం మండల ప్రజలకు, యువతకు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మిలిటరీ ఇంజనీర్ సర్వే పూర్తి



**నేటి సాక్షి, నారాయణపేట :** మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ అధికారులు వారం రోజుల గ్రామీణ సర్వే పూర్తి చేసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను శనివారం కలిశారు. సర్వేలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సామాజిక-ఆర్థిక పరిస్థితులు పరిశీలించబడ్డాయని తెలిపారు. అధికారి బృందం నివేదికలు కలెక్టర్ కు సమర్పించగా, భవిష్యత్తులో పథకాల మరింత సమర్థవంతమైన అమలుకు సూచనలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

## సీఎం కప్ పోటీలు ప్రారంభం



**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల స్థాయి చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను శనివారం నంది మేడారం గ్రామంలోని తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఎంపీడీవో వి. సుమలత, ఎంఈఓ పి. ప్రభాకర్, ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. ఎంపీడీవో సుమలత విద్యార్థులను క్రీడల్లో రాణించమని, క్రీడా ప్రతిభను మెరుగుపర్చడం ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఎంఈఓ ప్రభాకర్, ఎస్సై ప్రవీణ్ కుమార్ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి అవసరమని, యువత చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్‌ను పరిశీలన



**నేటి సాక్షి, నారాయణపేట:** మున్సిపల్ ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను శనివారం ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కే. సీతాలక్ష్మీ పరిశీలించారు. ఆమె కంట్రోల్ రూమ్ పనితీరును చూచి, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు సమయానికి అందించాలి అని సూచించారు. ఫిర్యాదులు, సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. హార్టికల్చర్ అధికారి సాయిబాబా, డి.పి.ఆర్.ఓ. రషీద్ ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నియమాలు పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

- అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్

**నేటి సాక్షి, జగిత్యాల టౌన్:** ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, వాహనాలను నియంత్రిత వేగంతో నడిపితేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఆర్‌డీఓ చౌరస్తాలో పోలీస్ శాఖ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు Arrive Alive- A Campaign for Safer Roads in Telangana కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆర్‌డీఓ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, డీటీఓ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, ఎంవీఐ వెంకన్న, ఏఎంవీఐ అభిలాష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎఐజాక్టో పిలుపు మేరకు పీఆర్ టీయూ టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యా హక్కు చట్టం-2009లోని సెక్షన్ 23ను సవరించి 2010కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధే సీపీఎం లక్ష్యం



**నేటి సాక్షి - చెన్నూరు, మంచిర్యాల:** చెన్నూరు మున్సిపాలిటీ 16వ వార్డు అభివృద్ధి సీపీఎంతోనే సాధ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో 16వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన హాజరై పార్టీ బీ-ఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవన స్థితిలో మార్పు రాలేదన్నారు. పేదలు, కార్మికులు, రైతులు, కూలీలు, మధ్యతరగతి వర్గాల అభివృద్ధి ఎర్రజెండాతోనే సాధ్యమని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు అందరికీ అందుబాటులో రావాలంటే సుత్తి-కొడవలి-నక్షత్రం గుర్తుపై ఓటు వేసి సీపీఎం అభ్యర్థి పోతుల సరితను గెలిపించాలని ప్రజలను కోరారు. సీపీఎం మాజీ సర్పంచ్ గుమ్మస్ అశోక్ మాట్లాడుతూ, 16వ వార్డులో సీపీఎం గెలిస్తే రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడంకి చందు, జిల్లా కమిటీ సభ్యురాలు ఉమారాణి, మండల నాయకులు భోగే నాగజ్యోతి, రాతిపెల్లి నగేష్, బండారి రాజేశ్వరి, తుమ్మ రేణుక, యామిని, సత్యం, బండారు శ్రీనివాస్, కొండపతి శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి వేడుకలు

**నేటి సాక్షి - చెన్నూర్, మంచిర్యాల జిల్లా :** ఐఎఫ్‌టీయూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చెన్నూర్‌లో ప్రముఖ విప్లవ కవి, ప్రజాగాయకుడు గద్దర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీ నాయకుడు మాసాని రమేష్ మాట్లాడుతూ, గద్దర్ తన పాటలతో కోట్లాది ప్రజల గుండెచప్పుడుగా నిలిచారని అన్నారు. ఆచరణకు వెనుకాడకుండా అజ్ఞాత జీవితం గడుపుతూ ఉద్యమ యుద్ధరంగంలో ముందుండి పోరాడిన ప్రజాసైనికుడని పేర్కొన్నారు. తిరిగి బహిరంగ జీవితంలోకి వచ్చిన తరువాత కూడా ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు కొనసాగించిన ప్రజా యోధుడిగా గద్దర్ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. దళిత రచయితగా, విప్లవ కవిగా ప్రసిద్ధి చెందిన గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు అని, ఆయన 1948లో మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించారని తెలిపారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో విద్యాభ్యాసం చేసి, హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేశారని చెప్పారు. ఆంధ్ర మహాసభ ఉద్యమం, 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రభావంతో విప్లవోద్యమ భావజాలం ఆయనలో బలంగా ఏర్పడిందన్నారు. 1972లో జననాట్య మండలి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన గద్దర్, గ్రామీణ ప్రజలను చైతన్యపరిచేందుకు పాటలు, నాటకాల ద్వారా ఉద్యమ భావజాలాన్ని విస్తరించారని తెలిపారు. 1980లలో విప్లవకారుడిగా అజ్ఞాత జీవితం గడిపారని, 1997లో ఆయనపై హత్యాయత్నం జరిగినా ఉద్యమ పంథా నుంచి వెనక్కి తగ్గలేదన్నారు. గద్దర్ రాసిన పాటలు, నాటకాలు దళితులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టినట్టుగా ప్రజల్లోకి తీసుకెళ్లాయని చెప్పారు. 1990 ఫిబ్రవరి 18న హైదరాబాద్ నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జననాట్య మండలి సభకు లక్షలాది ప్రజలు హాజరై చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. చరిత్రలో మార్పు కోసం కృషి చేసిన మహనీయుడిగా గద్దర్ పేరు చిరకాలం నిలిచిపోతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగుడ సాయి, ఆది, అశోక్, సీపీఎం నాయకుడు బోడంకి చందు, నగేష్, మోటార్ వర్కర్స్ యూనియన్ చెన్నూర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి సాక్షి
TS/TEL/25/A1737
కరీంనగర్ | ఆదివారం 01 ఫిబ్రవరి 2026

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్



**నేటి సాక్షి, జగిత్యాల(పూరెళ్ల బాపు):** జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. జగిత్యాల మోతే రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు, ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన కీలక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. టికెట్ల విషయంలో ఆందోళన చెందవద్దని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ వెంకట్ ఆశావహులకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్, మాజీ లైబ్రరీ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, బాలే శంకర్, క్యాదసు నాగయ్య, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, పట్టణ, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ వెంకట్

ఈ సమావేశం అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ కలిశారు. తాజా రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

## ఆహ్వానం లేకపోవడంపై రాజకీయ చర్చ

అయితే ఈ సమావేశానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గానికి ఆహ్వానం అందకపోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు జీవన్ రెడ్డి తన వర్గంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

## టికెట్లపై కొనసాగుతున్న సందిగ్ధత

ఫిబ్రవరి 2వ తేదీ వరకు కూడా కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఖరారు కాకపోవడంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది. ఏ వర్గానికి ఎన్ని టికెట్లు? ఏ వార్డుల్లో ఎవరికీ అవకాశం? గతంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లుగా ఉన్న వారికి ఎంత ప్రాధాన్యం? కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన వారికి ఎన్ని టికెట్లు? అసలు కాంగ్రెస్ క్యాడర్‌కు ఎంత న్యాయం? అన్న అంశాలపై పార్టీలో రెండు వర్గాల మధ్య తీవ్ర చర్చ కొనసాగుతోంది.

## పట్టణంలో రాజకీయ ఉద్రిక్తత

ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కలిసి ఆశావహులతో సమావేశం కావడం జగిత్యాల పట్టణంలో రాజకీయ ఉద్రిక్తతకు దారితీసింది. ఈ మున్సిపల్ ఎన్నికలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తును కూడా ప్రభావితం చేసే అవకాశం ఉందన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- డీఎస్పీ నల్లపు లింగయ్య



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట పేట డీఎస్పీ నల్లపు లింగయ్య ప్రజలకు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి బాధ్యతాయుతంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు–2026 సందర్భంగా నెల రోజులపాటు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో మినీ స్టేడియం నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. డీఎస్పీ నల్లపు లింగయ్య రోడ్డు ప్రమాదాల ప్రధాన కారణాలు అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్ అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలి, అధిక వేగంతో వాహనాలు నడపకూడదు అని సూచించారు. ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ముఖ్యంగా యువతలో అవగాహన పెంచాలని అన్నారు. అనంతరం సత్యనారాయణ చౌరస్తాలో విద్యార్థులు, ప్రజలు, వాహనదారులు మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీటీఓ మెగా గాంధీ, ఆర్టీసీ డిఏమ్ లావణ్య, సీఐ శివశంకర్, ఎస్ఐలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చాలా స్పష్టంగా, మీడియం–సైజ్ వార్త ఇలా రాస్తే పత్రికా కటింగ్ కోసం సరిపోతుంది. మీకు కావాలంటే, ఇచ్చినది మరింత షార్ట్ బ్రేకింగ్/ఫ్రంట్ పేజ్ స్టైల్ గా కూడా మార్చి ఇవ్వగలను.

అలాగే చేయాలా?

# బీఆర్ఎస్ పార్టీకి అర్షద్ హుస్సేన్ రాజీనామా



**నేటి సాక్షి కాగజ్నగర్:** కాగజ్‌నగర్ పట్టణంలో ఎల్లా గౌడ్ తోటలో నిర్వహించిన మీడియా సమావేశంలో అర్షద్ హుస్సే న్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలుకు అన్యాయం జరుగుతోందని, ముఖ్యంగా కేటీఆర్ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జూబ్లీ ఎన్నికల సమయంలో కోనప్ప ఆవష్యాకత ఉండాలి అని.ఆర్ఎస్పీ.కి ప్రాధాన్యం ఇస్తామని చెప్పిన బీఆర్ఎస్ నాయకత్వం, ఇప్పుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ఆర్ఎస్పీ.కి మున్సిపల్ ఎన్నికలలో కేవలం 6 టికెట్లు, ఇచ్చినారు.కోనప్పకు 24 టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇది ఒక రాష్ట్ర నాయకునికి అగౌరవపార్చడమే అని అన్నారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో కూడా మా అభ్యర్థులపై కోనప్ప పోటీకి దిగడం, అతని దౌర్జన్యాలకు విసుగు చెంది సిర్పూర్ నియోజకవర్గానికి ఆర్ఎస్పీని తీసుకొచ్చినట్టు తెలిపారు. ఇప్పటికైనా సమయం మించలేదని, పార్టీ తీరును మార్చుకోవాలని సూచించారు. అలాగే సమ్మక్క గద్దెల వద్ద కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని, IPS అధికారిని తురకోడు.అని దూషించడం ఖండనీయమని అన్నారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ పార్టీ తక్షణమే కౌశిక్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, లేదంటే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. పార్టీకి ఒక్క సీటు కూడా రానివ్వమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆర్ఎస్పీకి టికెట్ ఇచ్చే అవకాశాలు కనిపించడం లేదని, కోనప్పతో కలిసి పనిచేయడం జరగదని తేల్చిచెప్పారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ పనులు చేయమని, అవసరమైతే పార్టీకి రాజీనామా చేస్తామని అర్షద్ హుస్సేన్ ప్రకటించారు. భవిష్యత్తులో తనకు నమ్ముకున్న కార్యకర్తలతో సమావేశమై ఏ పార్టీలో వెళ్లాలి నిర్ణయం తీసుకుంటాము ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో కౌటాల మాజీ ఎంపీపీ విశ్వనాథ్ పలు వార్డుకు చెందిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే గిత్త, అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నారు





**నేటి సాక్షి జూపాడుబంగ్లా :** జూపాడుబంగ్లా మండల పరిషత్ కార్యాలయం నందు జూపాడుబంగ్లా మండల వైయస్సార్సీపి ఎంపీపీ సువర్ణమ్మ, పై అవిశ్వాస తీర్మానంలో 9 మంది ఎంపీటీసీలకు గాను 7మంది 1 మిద్దె నీలమ్మ గారు, 2 వెంకటమ్మ 3 కృపాకర్ 4 + సుజాత గారు, (5) రావణమ్మ 6 ఖ సుజాత 7 నాగమణి గారు, ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం కు, సంపూర్ణ మద్దతు తెలియజేశారు.. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కూటమి ప్రభుత్వం చేపడుతున్న మండల అభివృద్ధి పనులకు కూడా సహకరించని కారణంగా మండలం ఎంపీటీసీలు అందరు కలిసి మండల అధ్యక్షులపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించి నెగ్గించడం జరిగింది ఎమ్మెల్యే గిత్త జయసూర్య , అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, తర్తురు రమణారెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జంగాల పెద్దన్న, శివరాంరెడ్డి, లక్ష్మణ్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మన్నూరు, తరిగోపుల నారాయణరెడ్డి, భాస్కాపురం ఉసినయ్య, తుడిచెర్ల రాముడు, సుధాకర్, రవికాంత్, వంగల శివరామిరెడ్డి, ఖాత రమేష్ రెడ్డి, పల్చని మహేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మూర్తి జావలి, లాయర్ జాకీర్, పిక్కిలి శ్రీనివాసులు, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, పారుమంచాల వెంకటరామరెడ్డి, ప్రసన్నా రెడ్డి, జమీల్, జాకీర్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, రంగస్వామి, తర్తుర్ పుల్లన్న, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**నేటి సాక్షి చిలుకూరు:** చిలుకూరు శ్రీ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఎంపీడీవో గిరిబాబు, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తర్వాత నియోజకవర్గ స్థాయి క్రీడలకు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, ఎంఈఓ గురవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

కార్యక్రమంలో మాది రాజు విజయలక్ష్మి, ప్రదీప్ రాజు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలంలో పందిళ్ళపల్లి పంచాయతీ చుక్కావారిపల్లిలో నేడు ఫెక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ యువ నాయకుడు మాదిరాజ ప్రదీప్ రాజు, మాదిరాజు విజయలక్ష్మి గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షులు కిషోర్ కుమార్ రాజు, సర్పంచ్ కదిరప్ప మరియు టిడిపి కార్యకర్తలు ప్రదీప్ రాజు అభిమానులు పాల్గొనడం జరిగింది

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**నేటి సాక్షి, పగిడ్యాల:** పగిడ్యాల మండలం యం.ఘణపురం గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేరుతాయని, పింఛన్ ముందుగా పంపిణీ చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ప్రాతకోట గ్రామంలోని డి. లక్ష్మీదేవికి ₹20,000/– మంజూరైన చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రేష్, మద్దిలేటి గౌడ్, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# సలేహా బేగం ఆరోగ్య పరామర్శ



**నేటి సాక్షి-మేడిపల్లి:** పోరుమల్ల గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మజీద్ భాయ్ సతీమణి సలేహా బేగం పక్షవాతం వల్ల మహావీర్ హాస్పిటల్ జగిత్యాలలో అడ్మిట్ అయి ఇంటికి వచ్చిన సందర్భంగా సలేహా బేగం ఆరోగ్య స్థితి తెలుసు కొని మజీద్ భాయ్ ని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, సర్పంచ్ గుయ్య అంజన్న, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, ఉప సర్పంచులు గడ్డం జలంధర్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి,గ్రామస్తులు గంగారం,నరేష్,సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సదస్సు

లింగాల కృష్ణ మాదిగ



**నేటి సాక్షి, తొగుట:** తోగుట మండల తుక్కపుర్ లక్ష్మి నరసింహ్వామి ఫంక్షనల్‌లో జరగబోయే ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా సదస్సు విజయవంతం కావాలని లింగాల కృష్ణ మాదిగ తెలిపారు. తొగుట మండల నూతన అధ్యక్షులుగా ఆకారం కిషన్ మాదిగను నియమించారు. లింగాల కృష్ణ మాదిగ మాట్లాడుతూ, దళితుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ₹10,000 కోట్లు కేటాయించాలి, దళితులకు 3 ఎకరాల భూ పంపిణీ చేయాలి అని పేర్కొన్నారు. అలాగే, ఫిబ్రవరి 9 సదస్సు విజయవంతం కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థిగా చంద్రకళ



**నేటి సాక్షి కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డు బీజేపీ అభ్యర్థిగా ముడిగొండ చంద్రకళ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డు ప్రజలు ఎన్నాళ్లుగా ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు, రహదారులు, పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. అలాగే మహిళలు, వృద్ధులు, యువత సంక్షేమానికి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. అవకాశం ఇస్తే మూడో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా ఎంపీ గోడం నగేష్ పూర్తి సహకారం అందిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముడిగొండ సాంబయ్యతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పరమేశ్వరి దేవతకు పూజలు



**నేటి సాక్షి,నారాయణపేట్ ఇమామ్:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని రైచూర్ వెళ్లే రహదారిలో వెలిసిన శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవత మహోత్సవాల్లో భాగంగా శనివారం నాడు ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు మహిళలు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలను సంఘం అధ్యక్షులు వెంకటేష్ శెట్టి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అమ్మవారికి మరికల్ పట్టణ ఆర్యవైశ్యుల మహిళల అధ్వానంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మరికల్ దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు రాజకీయాలు వదిలిస్తా



**నేటి సాక్షి మంచిర్యాల్ (శ్రీధర్ దమ్మ ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కత్తెర గుర్తుతో బరిలో దిగిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న ఆశీర్వాదంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ గారి సూచనలతో, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ సతీమణి కుంటాల మౌనిక మహేష్ వర్మలు 20వ డివిజన్ లో పోటీ చేస్తుండగా, 14వ డివిజన్ నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు పుట్ట లావణ్య ఉన్నారు. అధికారం, ఆత్మగౌరవం, వాటా సాధించేందుకు అధికారమే అంతిమ లక్ష్యం అని తెలిపారు. ఎవరెంతో వారికంత నినాదంతో, డబ్బు రాజకీయాల జబ్బును వదిలించేందుకు కత్తెర గుర్తుతో ముందుకు వస్తున్నట్లు 20వ డివిజన్ అభ్యర్థి కుంటాల మౌనిక మహేష్ వర్మ లు అన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**నేటి సాక్షి పాములపాడు:** వేంపెంట గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ, ఎంపీడీవో ఏవో ఎం. సరళ అధ్యక్షతన ఇంటింటికి పంపిణీ చేయబడ్డాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి పెన్షన్లను పెంచి అందించడం గర్వకారణమని వారు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు లైవ్ పరామర్శ




**నేటి సాక్షి, మహబూబాబాద్.:** మరిపెడ మండలం, డోర్నకల్ నియోజకవర్గం, గిరిపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని ఇటుకల గడ్డ తండా అంగన్వాడీ కేంద్రంలో విషాహారం తినిన చిన్నారులు మృతి చెందిన ఘటనపై లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో లైవ్ నిజ నిర్ధారణ కమిటీ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించింది. కమిటీ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ నేతృత్వంలో తండాను సందర్శించి, మృతులైన చైత్ర బాయి భూక్య, నిత్యశ్రీ భూక్య కుటుంబాలను పరామర్శించింది. ఘటనకు సంబంధించిన వాస్తవాలను ప్రత్యక్షంగా తెలుసుకుని, బాధిత కుటుంబాల ఆవేదనను వినడం జరిగింది. కమిటీ పర్యటనలో వివిధ కుల సంఘాలు, బహుజన సంఘాలు, ప్రజా సంఘాలు, ముఖ్యంగా బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఘటనకు 60 రోజులైనా న్యాయం జరగకపోవడంపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

**కమిటీ డిమాండ్లు:**

మృతి చెందిన చిన్నారులకు తక్షణ న్యాయం. బాధ్యులైన ఐసీడీఎస్ అధికారులు, ఆహార సరఫరాదారులపై కఠిన చర్యలు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం, న్యాయ పరిహారం. గిరిజన ఎమ్మెల్యే డా. రామచంద్ర నాయక్, ఎంపీ బలరాం నాయక్, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ఈ ఘటనలో విఫలమైనందుకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి. కమిటీ హెచ్చరించింది – న్యాయం జరగకపోతే రాబోయే రోజుల్లో ఉద్ధృత ఉద్యమం కొనసాగుతుంది. త్వరలో మరిపెడలో శాంతియుత ధర్నా కూడా నిర్వహించబడనుందని ప్రకటించింది.

# మున్సిపల్ ఎన్నికల్లో భాజపా జెండా ఎగురవేస్తాం



- గోడం నగేష్

**నేటి సాక్షి, కాగజ్నగం:** కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో భారతీయ జనతా పార్టీ (భాజపా) కౌన్సిలర్ అభ్యర్థుల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఈ రోజు నిర్వహించబడింది. ప్రధాన అతిథిగా హాజరైన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ సభలో మాట్లాడుతూ, రాబోయే కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో భాజపా జెండా ఎగురవేయడం లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయని, కాగజ్ నగర్ పట్టణానికి నూతన శాఖ గ్రంథాలయ భవనం కోసం ఎంపీ ల్యాండ్ నిధుల నుండి రూ.50 లక్షల మంజూరును ప్రకటించినట్లు తెలిపారు. సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, పట్టణంలో డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. సభ అనంతరం భాజపా కౌన్సిలర్ అభ్యర్థులను పరిచయం చేయడానికి పార్టీ కర పత్రాలు, డోర్ పోస్టర్లు విడుదల చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, డా. అనిత, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివకుమార్, ఎన్నికల కన్వీనర్ కొంద్ర మనోహర్ గౌడ్, కో-కన్వీనర్ సమీర్ గుప్తా, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడీల తప్పుడు బీసీ సర్టిఫికెట్లు రద్దు చేయాలి

- సిద్ది రమేష్, బీసీ జేఏసీ చైర్మన్, చెన్నూరు

**నేటి సాక్షి - చెన్నూరు, మంచిర్యాల జిల్లా:** తప్పుడు విధానంలో మార్వాడీలు పొందిన బీసీ సర్టిఫికెట్లను వెంటనే రద్దు చేయాలని బీసీ జేఏసీ చెన్నూరు చైర్మన్ సిద్ది రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం చెన్నూర్‌లోని ప్రెస్ క్లబ్‌లో బీసీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ది రమేష్ మాట్లాడుతూ, వ్యాపారాల నిమిత్తం చెన్నూరుకు వచ్చిన మార్వాడీలు అక్రమ మార్గాల్లో బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతూ ప్రభుత్వ రాయితీలు, సంక్షేమ ఫలాలు అన్యాయంగా పొందుతున్నారని ఆరోపించారు. అధికారులు ప్రలోభాలకు లోనై తప్పుడు విధానంలో సర్టిఫికెట్లు మంజూరు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి స్థానిక బీసీలపై ఆధిపత్యం చలాయించాలని ప్రయత్నిస్తే చెన్నూరు ప్రజలు సహించరని హెచ్చరించారు. తక్షణమే తప్పుడు పద్ధతిలో పొందిన బీసీ సర్టిఫికెట్లను రద్దు చేయాలని, బెదిరింపులకు పాల్పడ్డ మార్వాడి శ్యామ్ సుందర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చాకినారపు మల్లేష్, బీసీ జేఏసీ నాయకులు అక్కల రాజన్న, ఎర్రోళ్ల సంజీవ్, మాల మహానాడు నాయకుడు నవీన్, మామిడాల పోచం, అడ్లూరి



సమ్మయ్య, గండ్లకోట నాగేష్, అక్కల కిట్టేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపుపై ప్రజల ఆందోళన



**నేటి సాక్షి - మేడిపల్లి:** మేడిపల్లి మండలంలోని కొండాపూర్, విలయతబాద్ గ్రామాల పొలిమేరలోని వరద కాలువ నుంచి జరుగుతున్న అక్రమ మట్టి తరలింపుపై గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా మొరము మట్టిని అక్రమంగా తవ్వి, లారీల ద్వారా ఇతర గ్రామాలకు తరలిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకించి ప్రతిరోజూ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు గ్రామ ప్రజల కళ్లుగప్పి ఈ అక్రమ మట్టి తరలింపు కొనసాగుతుండటం ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. బరువైన టిప్పర్ లారీలు గ్రామీణ రహదారులపై తిరగడం వల్ల రహదారులు పూర్తిగా ధ్వంసమై, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీంతో రైతులు, వాహనదారులు, మహిళలు, విద్యార్థులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. భవిష్యత్తులో గ్రామాలకు అవసరమైన మట్టి వనరులు కొరతకు గురయ్యే ప్రమాదం కూడా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అక్రమ చర్యలపై ఇప్పటికే మేడిపల్లి మండల తహసిల్దార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్‌కు, సంబంధిత పోలీస్ శాఖకు, గ్రామపంచాయతీలకు కూడా నోటీసుల కాపీలు అందజేసినట్లు పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ మట్టి తరలింపులో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. అలాగే ధ్వంసమైన గ్రామ రహదారులను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. అధికారులు స్పందించకపోతే గ్రామ ప్రజలంతా కలిసి శాంతియుత ఉద్యమానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వికాసాయి ఐక్యవేదిక కొండాపూర్ ప్రతినిధులు ఎద్దండి భూమయ్య, మునుగురి హనుమంతు, పిట్టల నారాయణ, చేకూరి రాజేశం, ఎదలాపురం దుబ్బ రాజం, డప్పు ప్రేమ్ కుమార్, బొల్లారపు బాబు, పెదరాపురం గంగరాజం, డప్పు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

- జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా




**నేటి సాక్షి, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఫిర్యాదుదారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జనవరి నెలలో ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 52 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను ఎస్పీ ఓపికగా విని, వారు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు బదిలీ చేస్తూ, నిర్ణీత గడువులోగా పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి మంగళవారం, గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమం ద్వారా క్లిష్టమైన ఫిర్యాదులను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులకు సూచనలు చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధుల ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా పారదర్శక సేవలు అందించాలని ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు.

# ఘనంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ 78వ జయంతి



- నివాళులు అర్పించిన ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్

**నేటి సాక్షి, కొమురం భీం ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ పట్టణంలోని అజ్మీరా శ్యామ్ నాయక్ గారి క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజా యుద్ధ నౌక, విప్లవ గాయకుడు గద్దర్ గారి 78వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు, బలహీన, పీడిత వర్గాల గొంతుకగా తన పాటలతో, మాటలతో ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప సామాజిక ఉద్యమ కారుడు గద్దర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సన్నద్ధతపై పోలీసులతో ఆన్‌లైన్ ఓరియంటేషన్



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లాలో మునిసిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పోలీసు అధికారులతో నిర్వహించిన ఆన్‌లైన్ ఓరియంటేషన్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ బూత్‌లను గుర్తించి అదనపు బలగాలు మోహరించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తులు, రౌడీ షీటర్లు, సస్పెక్టులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అక్రమ మద్యం, నగదు, ఉచితాల పంపిణీని అరికట్టాలని ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్‌తో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ నాయకుడు భాస్కర రెడ్డికి సన్మానం



**నేటి సాక్షి బండి ఆత్మకూరు :** పీఆర్‌టీయూ సీనియర్ నాయకుడు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు అన్నెం చిన్న భాస్కర రెడ్డి (జెడ్పీహెచ్ఎస్, ఎర్రగుంట్ల -బండి ఆత్మకూరు మండలం) పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. నేడు ఆయన పనిచేస్తున్న పాఠశాలలో నిర్వహించిన సన్మాన సభలో పీఆర్‌టీయూ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ భాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై. రామ పక్కిరెడ్డి హాజరై భాస్కర రెడ్డి దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణారావు, చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దేవనాల శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, శివ నాగిరెడ్డి, హుస్సేన్ సాహెబ్, జె.సి. నరసింహులు, రజనీకాంత్ రెడ్డి, బండి ఆత్మకూరు మండలంతో పాటు వివిధ మండలాల నాయకులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దినపత్రిక క్యాలెండర్ల ఆవిష్కరన



- డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు

**నేటి సాక్షి: పాములపాడు** పాములపాడు మండల రెవెన్యూ కార్యాలయంలో తెలుగు దినపత్రిక క్యాలెండర్లను డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని నందికొట్కూరు నియోజకవర్గ ప్రతినిధి కలబంది అంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు మాట్లాడుతూ, తెలుగు దినపత్రికలు ప్రజలకు నిత్యం సమాచారాన్ని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మారుమూల గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి సంఘటనను ప్రజలకు చేరవేయడంలో పత్రికల సేవ అభినందనీయమని పేర్కొన్నారు. సామాన్యుడి నుంచి దేశ నేతల వరకు ప్రతి ఒక్కరి అభివృద్ధికి వార్తాపత్రికలు దోహదపడుతున్నాయని, ఇలాంటి పత్రికలకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ డి. ఖాజాబీ, ఎంప్లాయర్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర అధ్యక్షుడు కల్లూరి పెద్ద మస్తానయ్య, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండా ఎగరాలి...

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తొండ యాదయ్య...



**నేటి సాక్షి శంకర్‌పల్లి :** శంకర్‌పల్లి మున్సిపాలిటీలో మరోసారి బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు తొండ యాదయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాలు కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా సుఖంగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో ఒకటి రెండు తప్ప మిగతా వాగ్దానాలు తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు. మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు 15 వార్డులలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గెలిచేలా బాగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఓటర్లకు ప్రభుత్వం చేస్తున్న అవకతవకలను తెలియపరుస్తూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన కారు గుర్తుకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన

## అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్..




**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా పోలీసు వారు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా అనంతగిరి పోలీసులు వాన దారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులకు రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ సమయంలో ప్రమాదం జరిగిన వారికి స్వచ్ఛందంగా ప్రజలు సహాయపడితే 25000 రూపాయలు ప్రభుత్వం పారితోషికం అందజేస్తుందని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి సహాయపడితే కేసులు నమోదైతాయని అపోహలు వదిలివేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి బాటసారులు సహాయపడి ప్రాణాలు కాపాడాలని తెలియజేశారు.

# ఏడు మందికి గాయాలు




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** మండలంలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాలలో ఏడుగురు గాయపడ్డారు. గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ, తెల్లనీళ్ళపల్లి సమీపంలో చౌడేపల్లి వైపు వస్తున్న ఆటో బోల్తా పడి ఆరుగురు గాయపడ్డారు. గాయపడిన వారి వివరాలు మొదుకూరు కు చెందిన రెడ్డెప్ప(75)కు ఎడమకాలు విరిగినది. లక్ష్మమ్మ(65)కు తలకు గాయమైనది. గంగవరం మండలం దండపల్లికి చెందిన ప్రవీణ్ కుమార్(10) కు ముక్కు తగిలినది. రమణమ్మ(40)కుఎడమ చెయ్యి విరిగినది, దొనపల్లికి చెందిన చంద్రప్ప(70)కు చెయ్యి, పరికిదొన కు చెందిన వెంకటమ్మ(70) కు చెంపకు గాయాలయ్యాయి. అలాగే దుర్గసముద్రం గ్రామపంచాయతీ, గాండ్లపల్లికి చెందిన శివ భార్య గుర్రమ్మ తన పిల్లలను పాఠశాల నుండి ఇంటికి పిలుచుకొని వస్తున్న క్రమంలో చారాల బస్టాండ్ నందు బస్సుదిగి రోడ్డు దాటుతుండగా శ్రావ్య ను చౌడేపల్లి వైపు నుండి పలమనేరు వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం వేగంగా ఢీ కొట్టడంతో బాలిక సుమారు పది అడుగుల ఎత్తుఎగిరి క్రిందపడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు. స్థానికులు గాయపడిన వారిని చౌడేపల్లి ప్రాథమిక కేంద్రానికి తరలించి, మెరుగైన చికిత్స నిమిత్తం మదనపల్లి ఆసుపత్రికి తరలించారు.

# పొలాలను పరిశీలించిన అధికారి



**నేటి సాక్షి-మేడిపల్లి:** వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి పగలు రాత్రి వేళలో ఉష్ణోగ్రతలు మారుతున్నందున రైతులు ముఖ్యంగా పంట పొలాలపై దృష్టి పెట్టాలని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ రైతులతో కోరారు. జింక్ లోపం ఉన్న రైతులకు, జింక్ 12% వస్థు స్ప్రే చేసుకోవచ్చు అని తెలిపారు. జింక్ లోపం వలన కుడా ఆకులు పసుపచ్చగా మారి పెరుగుదల మందగిస్తుందని తెలపడం జరిగింది. ఈ పరిశీలనలో నాయకులు దశరథ రెడ్డి, రైతులు రాజు, లింగారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇ-సైకిల్ పంపిణీ కార్యక్రమం



**నేటి సాక్షి చౌడేపల్లి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కాలుష్య నివారణకు భాగంగా ఇ-సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 36,000 రూపాయల విలువైన సైకిల్‌లను ప్రభుత్వం 24,000 రూపాయల వద్ద అందిస్తుంది. చౌడేపల్లి మండల కేంద్రంలో గౌరవ మండల అధ్యక్షుడు శ్రీ గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) గారు మరియు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి లీలా మాధవి గారు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇ-సైకిల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ఇ-సైకిల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, దీని వల్ల కాలుష్యాన్ని తగ్గించవచ్చని, ఖర్చులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ఝాఝా సుబ్రహ్మణ్యం, వెలుగు సమాఖ్య మహిళలు, మండల నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పసువుల ధాన పంపిణి

**పాల్గొన్న శ్రీ గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి)**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండల పసువుల ఆరోగ్య కేంద్రం నందు పశువుల ధానాను పంపిని చేసిన శ్రీ గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) ప్రభుత్వం పశువులకు 50% రాయతితో కుడినా ధానాను అందిస్తోంది వీటీ ద్వారా పసువులకు మంచి పౌష్టిక ఆహారం లభించి పాల ఉత్పత్తి మెరుగుపడి అధిక దిగుబడి వస్తుంది . అందుకు గాను చౌడేపల్లి మండల కేంద్రం నందు పశువుల ధానాను పంపిని చేయడము జరిగింది. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా రమేష్ రెడ్డి తెలియచేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు

## బోర్ పాయింట్లకు భూమిపూజ

**వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ**



**నేటి సాక్షి పాములపాడు :**పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో కొత్త బోర్ పాయింట్లకు గ్రామసర్పంచ్ వై.మాణిక్యమ్మ, ఎంపీడీవో కార్యాలయ ఏవో- ఎం.సరళ, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, గ్రామ నాయకులతో కలిసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా కొత్త బోర్లు వేసి, వాటికి మోటార్లు బిగించి కాలనీలకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్-వై.దానమయ్య, రామచంద్రనాయక్, వెంకటసుబ్బయ్య, లక్ష్మన్న నాయక్, స్వచ్ఛభారత్ ఎంసీఓ- పి.చెంచయ్య, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## వనదేవతలను దర్శించిన జడ్జి



**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బొట్లవనపర్తి గ్రామంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరలో జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత వనదేవతలను దర్శించారు. సర్పంచ్, జాతర కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. జడ్జి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, గ్రామ నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా...ఒక్క అవకాశం ఇవ్వండి



- మున్సిపల్ ఎన్నికల బరిలో....ప్రైవేటు లెక్చరర్
- అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నా...
- నామ రత్నకుమార్

**నేటిసాక్షి, మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడలో పట్టణంలో ఉన్నత విద్యావంతుడు, అందరివాడు, ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిపిన గురువు, ఈదులగూడెం ప్రాంతానికి చెందిన నామ రత్న కుమార్, 4వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం నేటిసాక్షి దినపత్రిక తో మాట్లాడుతూ, పట్టణంలో ప్రైవేటు ఆంగ్ల అధ్యాపకులుగా వివిధ కశాలలో గత 25 సం.నుండి విధులు నిర్వహిస్తున్నాని, తమ విద్యార్థులు ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ఈ ఎన్నికలో తమ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించెందుకే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాని, నేడు సమాజంలో డబ్బులు, మద్యం విచ్చల విడిగా ఖర్చు చేస్తున్న సందర్భంగా, తాను డబ్బు, మద్యం వంటివి ఉపయోగించనని, డా.బీఆర్ అంబేద్కర్ ఆశయా సాధన లక్ష్యంగా, తాను ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. కావున పట్టణ మరియు 4వార్డు విద్యావంతులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు తమకు మద్దతు ఇచ్చి, ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బిసి బాలికల వసతి గృహ అధికారిని సస్పెండ్ చేయాలి

- శ్రీను నాయక్




**నేటి సాక్షి మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం కమిటీ బీసీ బాలికల కళాశాల వసతి గృహ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేసింది. జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్ తెలిపారు, ఆ అధికారి గత మూడు నెలలుగా విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తూ, నిరసనలు చేయమని చెప్పడం, వసతి గృహంలో సమస్యలు సృష్టించడం జరుగుతూనే ఉందని. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఆర్డర్లు కూడా అనుసరించకుండా వ్యవహరిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీను నాయక్ ఈ పరిస్థితి పరీక్షల సమయంలో విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని హెచ్చరించి, అధికారులు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లావూరి రామారావు, సూర్య నాయక్, హుస్సేన్ నాయక్, రాజు నాయక్, తాళ్లపల్లి ప్రభుదేవా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ గద్దె ఎవరిది? మున్సిపాలిటీ ఎన్నికల్లో హోరాహోరి




- మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచార వేడి

**నేటి సాక్షి గజ్వేల్:** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రచారం జోరందుకుంది. కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొనడంతో పట్టణ రాజకీయాలు వేడెక్కాయి. అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల బడా నేతలు రంగంలోకి దిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతోంది. ప్రతిపక్ష టీఆర్ఎస్ నేతలు రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి జరగలేదని విమర్శిస్తూ, తమ పాలనలో జరిగిన అభివృద్ధినే ఓటర్ల ముందు ఉంచుతున్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు వస్తున్న నిధులను ప్రస్తావిస్తూ మద్దతు కోరుతున్నారు. ఎన్నికల్లో యువత ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించిన పార్టీలు యువకులకు, కుల సంఘాల నేతలకు ప్యాకేజీల హామీలతో ప్రచారం కొనసాగిస్తున్నాయి. అలాగే మల్లన్నసాగర్ భూనిర్వాసితుల ఓట్లు కీలకంగా మారగా, వారి తీర్పు ఏ పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నది మరికొద్ది రోజుల్లో జరిగే పోలింగ్‌లో తేలనుంది.

# యూరియా సమస్యలపై రైతుల నుంచి వినతి పత్రాలు

- బీజేపీ.. మండల అధ్యక్షుడు



**నేటి సాక్షి పాములపాడు :** మండల కేంద్రమైన పాములపాడు లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనతా వారిది కార్యక్రమంలో భాగంగా రైతుల నుంచి యూరియా సమస్యలను పరిష్కరించుటకు వినతి పత్రాలు స్వీకరిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ పత్రికాముకంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు రైతులకు పంట పొలాలు కావలసిన యూరియా మందు ప్రభుత్వపరంగా మీకు అందనట్లయితే లేదా ఇతర సమస్యల వల్ల మీకు యూరియా మందు ఇవ్వకపోతే వెంటనే మండల కేంద్రమైన పాములపాడు లో బిజెపి కార్యాలయంలో తెలియజేయాలని వారు తెలిపారు. యూరియా సమస్యలను పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బిజెపి అండగా ఉంటుందని తెలిపారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అధ్యక్షుడుగా గండికోట దేవయ్య

**నేటి సాక్షి, జగిత్యాల: (గుండ ప్రశాంత్ గౌడ్):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్( పీడీ) గ్రామంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం రోజున సమావేశం నిర్వాంచారు ఇట్టి సమావేశం లో అధ్యక్షుడు గండికోట దేవయ్య. ఉపాధ్యక్షులుగా మస్కం రాజు ఓగులాపురం ఆంజనేయులు ప్రధాన కార్యదర్శిగా బైన రవిచంద్. కోశాధికారిగా. కాశ రమేష్ సంయుక్త కార్యదర్శిగా సబ్బినవేని మహేష్ సహాయ కార్యదర్శులుగా అరికోళ్ల అనిల్ బరిగెల నరేష్ రెంటం రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# అక్షరమాల కార్యక్రమంతో వయోజన విద్యాభివృద్ధి



- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్

**నేటి సాక్షి - మంచిర్యాల:** ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజనుల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తెలిపారు. హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ గణపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ చదువు నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధం లేదని, 15 నుంచి 60 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారాలని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు హాజరై, 100 రోజుల్లో అక్షర వికాసం పుస్తకంలోని 16 అధ్యాయాలను పూర్తి చేసి అక్షరాస్యులుగా మారాలని సూచించారు. వయోజన విద్య ద్వారా మహిళా సంఘ సభ్యులు చదువుతో పాటు కీలక జీవన నైపుణ్యాలు కూడా నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరాస్యత కేంద్ర వాలంటీర్లు శిరీష, దాసరి శ్యామల, జేడీఎం రామచందర్, ఏపీఎం వెంకటేష్, సీసీలు మోహన్, కృపవర్ణ, రాజమణి, వీఓఏలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.200 కోట్ల కుంభకోణానికి ఎమ్మెల్యే స్కెచ్

- మంత్రి సంతకం ఫోర్జరీపై మాజీ ఎమ్మెల్యే రసమయి సంచలన ఆరోపణలు



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి రూ.200 కోట్ల గనుల కుంభకోణానికి తెరలేపారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర గనులశాఖ మంత్రి సంతకాన్ని ఫోర్జరీ చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానకొండూర్ నియోజకవర్గం నిత్యం వివాదాల్లో నిలుస్తోందని, షాడో ఎమ్మెల్యే అరాచకాలు, కమీషన్ల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ అంశాలపై ఎమ్మెల్యే స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గన్నేరువరం మండలంలో వేణుగోపాల్ కార్వాకు చెందిన గ్రానైట్ క్వారీని అగర్వాల్ లీజుకు తీసుకున్నాడని, ఆ క్వారీపై కన్నేసిన షాడో ఎమ్మెల్యే బెదిరింపులకు పాల్పడి కబ్జా చేసేందుకు యత్నించారని ఆరోపించారు. మంత్రి వివేక్ పేరుతో ఫేక్ లేఖ సృష్టించి రూ.200 కోట్ల అక్రమ సంపాదనకు స్కెచ్ వేశారని తెలిపారు. దళిత మంత్రి సంతకాన్నే ఫోర్జరీ చేస్తే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇసుక, గనులు, ఇథనాల్ ఫ్యాక్టరీల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, మైలారం మల్లికార్జున స్వామి ఆలయ గుట్టలపై గ్రానైట్ తవ్వకాలు జరిపితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. త్వరలోనే ఎమ్మెల్యే, షాడో ఎమ్మెల్యే అక్రమాలపై సీపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు రావుల రమేశ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను వేగవంతం చేయాలి



- గృహ శాఖ ప్రత్యేక కార్యదర్శి
- కుత్బుల్లాపూర్‌లో 4000 డబుల్ బెడ్ రూం ఇండ్లు, గాగిల్లాపూర్ కాలనీకి అప్రోచ్ రోడ్ ప్రారంభం

**నేటి సాక్షి, మేడ్చల్ మల్కాజిగిరి:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతం ఆదేశించారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 4000 ఇండ్ల నిర్మాణ పనులను, రూ. 300 కోట్లు వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టులపై ఆయన క్షేత్రస్థాయి పర్యటన చేసి సమీక్షించారు.

### బౌరంపేట, గాగిల్లాపూర్, దుండిగల్ ప్రాంతాల్లో పరిశీలన

ప్రత్యేక కార్యదర్శి బౌరంపేటలోని 15 బ్లాకులలో 1620 ఇండ్ల పురోగతిని పరిశీలించారు. ప్రతి బ్లాక్‌ను ప్రాజెక్ట్‌గా తీసుకుని డ్రైనేజి, వాటర్ వర్క్స్, విద్యుత్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్థానికుల సౌకర్యం కోసం షాపులు, పాఠశాల, పార్కులు, అంగన్‌వాడీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. అనంతరం గాగిల్లాపూర్ మరియు దుండిగల్‌లోని ప్రాజెక్టులను సందర్శించి, స్థానికులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను సమీక్షించారు. కాలనీలలో కేటాయింపు ప్రారంభించే ముందు, అప్రోచ్ రోడ్ వంటి నిర్మాణ సమస్యలను కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### ప్రభుత్వ భూగ్రహణపై కఠిన చర్యలు

రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డు భూములను అక్రమ ఆక్రమణల నుండి రక్షించేందుకు గృహ శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రహరీ గోడల నిర్మాణం, సెక్యూరిటీ గార్డులను నియమించాలని సూచించారు. బాచుపల్లి ప్రాంతంలో భూకబ్జాను హైడ్రా సిబ్బంది తొలగించినట్లు పేర్కొన్నారు.

### పర్యటనలో పాల్గొన్న వారు

హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు ఎం.చైతన్య కుమార్, పి.బలరాం, జి.విజయకుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణమూర్తి, జిహెచ్ఎంసి అధికారులు పి.వి. రవీందర్, స్థానిక తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత..

- అక్రమ నిర్మాణలు చేపడితే కఠిన చర్యలు తప్పవు
- కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేష్



**నేటి సాక్షి కాప్రా:** కాప్రా మండలం జవహర్ నగర్ పరిధిలోని ప్రభుత్వ భూమీలోని సర్వేనెంబర్ 205, 364, అండ్ 497, 695, 696 లలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణల పై స్పందించిన కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేష్. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఇండ్లను వెంటనే కూల్చేయాలని ఆదేశాల మేరకు రెవెన్యూ ఇనిస్పెక్టర్లు రమేష్, సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బందితో కలసి జేసీబీ వాహన సహకారంతో ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న నిర్మాణాలు కూల్చిచేశారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణలు చేస్తే కఠిన చర్యలు తప్పవు అంటూ తహసీల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వ భూములు కాపాడడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారనీ అలాగే ప్రభుత్వ భూముల విషయం లో దళారులు ఎవరు భూములు అమ్మిన ప్రజలు కొనగోళ్లు చేసి మోసపోవద్దు అన్ని సూచిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ భూములలో వెలుస్తున్న నిర్మాణలు మళ్ళీ జరగకుండా కాపాడుతామని, ఎవరైనా ప్రభుత్వ భూములు కబ్జా చేద్దాం అని ఆలోచిస్తున్న భూకబ్జాదారుల పై కేసులు నమోదు చేయాలనీ స్థానిక ప్రజల తరపున విన్నపలతో డిమాండ్ చేస్తున్నారు.

# ప్రమాద భీమా చెక్కు అందజేత



**నేటి సాక్షి - రాయికల్ (ఇమ్మడి విజయ్ కుమార్):** దుంపాల రాజిరెడ్డి ప్రమాదవశాత్తు మరణించటంతో, ఆయన నామిని దుంపాల లలితకు శనివారం 1 లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కును రాయికల్ ఎమ్మార్వో ఎస్. నాగార్జున అందజేశారు. మహాపరిషత్ అధికారులు తెలిపారు, మధ్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గాలకు గాయత్రి బ్యాంకు రుణాలు అందిస్తున్నదని, భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు బాధ్యతను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. 24 గంటల ఎటిఎం సేవల ద్వారా ప్రజలకు నగదు సౌకర్యం అందుతున్నది. బ్రాంచ్ మేనేజర్ ఎస్. మధు తెలిపారు, ఖాతాలను ఖ్జ ద్వారా ప్రారంభించగలవని, రైతులకు వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, కిసాన్ వికాస్ పత్రాలపై రుణ సౌకర్యాలు అందుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఆఫీసర్ జి. రాము, జూనియర్ ఆఫీసర్ ఎమ్. ఏ. ఆసీఫుద్దీన్ పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

### గుల్లకోట క్రీడాకారుల ప్రతిభ



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన ఇద్దరు హ్యాండ్ బాల్ క్రీడాకారిణిలు వనం అఖిల, బాస శ్రీజ లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇంటర్మీడియట్ ఎం.పీ.సీ మొదటి సంవత్సరం చదువుతున్న వీరు గత డిసెంబర్ 12 నుండి 14 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన 69వ ఎస్జిఎఫ్ అండర్ 19 హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడంతో ఫిబ్రవరి 01 నుండి 05 వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఘుమన్విన్ లో జరగనున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని కోచ్ జైనపురం సాయికుమార్ పేర్కొన్నారు. వీరి ఎంపిక పట్ల హ్యాండ్ బాల్ అసోసియేషన్ అఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి జిట్టవేణి శ్రీనివాస్, కోశాధికారి కలిగేటి శ్రీనివాస్, జెట్టిపల్లి అశోక్, గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం, ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ, మాజీ సైనికోద్యోగి ముదుగంటి వెంకటరమణారెడ్డి, మహ్మద్ హాఫీజ్, బాస మహేష్, కళాశాల పీఇటి బైకని కొమురయ్య, ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు వంశీ, అక్షయ్, జీవన్, సన, గాయత్రి, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలన

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడి



**నేటి సాక్షి మేడ్చల్ జిల్లా:** మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. శనివారం మూడుచింతలపల్లిలోని జగన్గూడలోగల తెలంగాణ మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను ఎన్నికల నోడల్ ఆఫీసర్ సాంబశివరావుతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, కౌంటింగ్ సెంటర్లలో కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాల పై పలు సలహాలు సూచించారు. సెంటర్ల వద్ద తగిన బందోబస్తుతోపాటు స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతర పర్యవేక్షణకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ కమీషనర్ పవన్ కుమార్, మూడుచింతలపల్లి తహాసీల్దారు ఇద్రిస్, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ రాజకీయ యవనికపై కొత్త అధ్యాయం మొదలైంది. ఒకప్పుడు నిస్తేజంగా కనిపించిన కాంగ్రెస్ శ్రేణుల్లో ఇప్పుడు ఉత్సాహం ఉరకలేస్తోంది. దీనికి ప్రధాన కేంద్రబిందువు కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మకమైన సైనికుడిగా, నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన తనదైన ‘మార్క్’ చూపిస్తూ ప్రత్యర్థి పార్టీలకు సవాల్ విసురుతున్నారు.

# కరీంనగర్ కాంగ్రెస్‌లో వెలి‘చాలా’ జోష్

## మేయర్ పీఠమే లక్ష్యంగా రాజేందర్ రావు మంత్రాంగం!

## అసెంబ్లీ ఇన్‌చార్జి నియామకంతో అమాంతం పెరిగిన పార్టీ గ్రాఫ్

- తండ్రి జగపతిరావు బాటలో ప్రజా సేవకు అంకితం
- కార్పొరేషన్ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో ‘బస్తీబాట’తో దూకుడు

> మొత్తానికి..కరీంనగర్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. కాంగ్రెస్ ఉత్సాహం ఉరకలేస్తోంది. ప్రజల మద్దతు పెరుగుతోంది. మేయర్ పీఠమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. కరీంనగర్‌లో ఇక కాంగ్రెస్ హవా మొదలైందనే చెప్పాలి.. దీనంతటికీ వెలి‘చాల’ప్రధాన కారణం

**(నేటి సాక్షి, కరీంనగర్)**

నేటి సాక్షి ప్రత్యేకం

కరీంనగర్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. నిన్నటి వరకు నిస్తేజంగా కనిపించిన కాంగ్రెస్ పార్టీ, నేడు దూకుడుగా ముందుకు సాగుతోంది. దీనికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి నమ్మకమైన సైనికు డు, కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా వెలిచాల రాజేందర్ రావు బాధ్యతలు చేపట్టడమే. రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొచ్చేందుకు నడుం బిగించారు. తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే జగపతిరావు బాటలో నడుస్తున్నారు. తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు. తన మార్క్ చూపిస్తున్నారు. పార్టీని గ్రౌండ్ లెవెల్‌లో బలోపేతం చేస్తున్నారు. తండ్రి ఆజ్ఞ మేరకు ఇక్కడి ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చానని, కరీంనగర్ ప్రజలే తన కుటుంబసభ్యులనీ, వారికి ఏ ఆపద వచ్చినా అర్ధరాత్రి అపరాత్రి వెన్నంటే ఉంటానని స్పష్టం చేస్తున్నారు. తన తండ్రి ఆశయ సాధనకు కంకణ బద్ధుడినై ప్రజలతో కలిసి మమేకమై పోతున్నానని చెబుతున్నారు. కరీంనగర్‌లో గల్లీగల్లీన తన తండ్రి జగపతిరావు చేసిన అభివృద్ధి పనులే దర్శమిస్తున్నాయని వెలిచాల చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే నాడు ఎవరు చేయని విధంగా పనులు చేపట్టి జగపతిరావు రికార్డు సృష్టించారని పేర్కొంటు న్నారు. కార్పొరేషన్ ఎన్నికల వేళ..మేయర్ పీఠమే లక్ష్యంగా..అన్నీ తానై ముందుండి మంత్రాంగం చేస్తున్నారు. అభ్యర్థులకు వెన్నుదన్నుగా ఉంటున్నారు, కాంగ్రెస్ నేతలకు.. క్యాడర్ కు అండ దండగా నిలుస్తున్నారు. భరోసా నింపుతున్నారు. కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి నియామకంతో కరీంనగర్ ఒక్కసారిగా సీన్ మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. బీజేపీ బీఆర్ఎస్ పార్టీల నుంచి భారీ స్థాయిలో నేతల చేరికలు వెలిచాల సమక్షంలో జరిగాయి. దీంతో వాడవాడనా బస్తీబాట పేరుతో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తుండడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ప్రతి డివిజన్‌లో సమీక్షలు, ప్రతి వార్డులో పర్యటనలు చేస్తూ, ప్రతి కార్యకర్తతో ప్రత్యక్షంగా సంభాషిస్తున్నారు. దీంతో గ్రౌండ్ లెవెల్‌లో పార్టీ పూర్తిస్థాయిలో బలపడింది. కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. నగర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బలంగా నమ్ముతున్నారు. కాంగ్రెస్ పట్ల పట్టణ ప్రజలు పాజిటివ్‌గా ఉండడంతో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకునే దిశగా వెలిచాల ముందుకు సాగుతున్నారు. దీంతో తమ పార్టీలకు బీటలు పడడం ఖాయమని తెలిసిపోవడంతో బీఆర్ఎస్ బీజేపీ నేతలు ఆందోళన చెందుతున్నారు.

## తండ్రి బాటలో తనయుడు..



రాజేందర్ రావు తన తండ్రి జగపతిరావు కరీంనగర్ ఎమ్మెల్యేగా పని చేసిన కాలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేస్తున్నారు. తండ్రి ఆజ్ఞ మేరకు ఇక్కడి ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చానని, కరీంనగర్ ప్రజలే తన కుటుంబసభ్యులనీ, వారికి ఏ ఆపద వచ్చినా అర్ధరాత్రి అపరాత్రి వెన్నంటే ఉంటానని స్పష్టం చేస్తున్నారు. తన తండ్రి ఆశయ సాధనకు కంకణబద్ధుడినై ప్రజలతో కలిసి మమేకమై పోతున్నానని చెబుతున్నారు. కరీంనగర్‌లో గల్లీ గల్లీన తన తండ్రి జగపతిరావు చేసిన అభివృద్ధి పనులే దర్శమిస్తున్నాయనీ, ఇప్పటికీ ఆ పనులు చెక్కు చెదరలేదని రాజేందర్‌రావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ మేయర్ పీఠం దక్కించుకోవడమే తన ముందుకు ఉన్న ప్రధాన లక్ష్యమని ఆయన చెబుతున్నారు.



## పైపైకి కాంగ్రెస్ గ్రాఫ్

వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ గ్రాఫ్ అమాంతంగా పెరుగుతోంది. బస్తీబాట, ఇంటింటి ప్రచారం, యువతతో ప్రత్యేక సమావేశాలు ఉ ఇలా ప్రతి వర్గాన్ని టచ్ చేస్తూ రాజకీయ వ్యూహం అమలు చేస్తున్నారు. మేయర్ పీఠమే లక్ష్యంగా పక్కా ప్లానింగ్‌తో అడుగులు వేస్తున్నారు. అన్నీ తానై ముందుండి అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తూ ముందుకు సాగుతున్నారు.

## క్యాడర్‌లో జోష్..

ఒకప్పుడు నిరాశలో ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఇప్పుడు జోష్ పొంగిపొర్లుతోంది. కరీంనగర్ కాంగ్రెస్ ఒక బలమైన నాయకుడికి నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం కలిసొచ్చింది.‘ప్రచార పర్వం’లా సాగుతున్న చేరికల కార్యక్రమాలు సాగుతోంది. కాంగ్రెస్‌లో భారీగా నేతలు, కార్యకర్తలు చేరుతున్నారు. గల్లీ గల్లీకి కాంగ్రెస్ సందేశం చేరుతోంది. ప్రజల సమస్యలను నేరుగా వినిపిస్తూ, వెంటనే పరిష్కారానికి ప్రయత్నించడం పార్టీకి మంచి మైలేజ్ ఇస్తున్నది. కరీంనగర్ కాంగ్రెస్ మంచి రోజులు వస్తున్నాయి. ఇక్కడ ఎంపీ, ఎమ్మెల్యే ప్రాతినిధ్యం లేకుండా పోవడంతో ఆ భర్తీని మేయర్ పీఠం దక్కించుకోవడం ద్వారా తీర్చుకోవచ్చని వెలిచాల భావిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంది కానుక కరీంనగర్ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేస్తున్నారు.






## కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ వైపే..

ఇప్పటికే నగరంలో రాజకీయం రోజు రోజుకు మారుతోంది. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన అనే నినాదాలతో కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్తోంది. కరీంనగర్ ప్రజల చూపు స్పష్టంగా కాంగ్రెస్ వైపే మళ్లుతోంది. మెజార్టీ స్థానాలు కైవసం చేసుకునే దిశగా పార్టీ వేగంగా ముందుకు దూసుకుపోతోంది. రెండేళ్లలో కరీంనగర్ ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిందని వెలిచాల వివరిస్తున్నారు. ఏ పని అయినా కాంగ్రెస్‌తో అవుతుందని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## బీఆర్ఎస్.. బీజేపీ బెంబేలు..

కాంగ్రెస్ దూకుడుతో బీఆర్ఎస్, బీజేపీ నేతల్లో గుబులు మొదలైంది. భారీ స్థాయిలో పార్టీలో చేరికలు.. సభలు..సమావేశాలతోకాంగ్రెస్ బలం పెరుగుతుండటంతో ప్రత్యర్థి పార్టీలకు నిద్ర కరువైంది. ఒకప్పుడు ధైర్యంగా కనిపించిన వారు ఇప్పుడు రక్షణలో పడుతున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్.. బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయని కాంగ్రెస్ నేతలు బాహటంగానే చెబుతున్నారు. ఆ రెండు పార్టీలకు ఓటు వేస్తే మురిగిపోతుందని ప్రజలకు నొక్కి చెబుతున్నారు వెలిచాల.. ప్రజలను ఆలోచనలో పడేస్తున్నారు.

## బీఆర్ఎస్ అవినీతే ప్రధానాస్త్రం..

గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ సాగించిన ఆరాచకం.. దౌర్జన్యం.. భూకబ్జాలపై వెలిచాల ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. బీఆర్ఎస్ అవినీతి వ్యవహారాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు వృథా చేశారని చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడే కరీంనగర్ ను పట్టించుకోలే మళ్లీ ఓట్లు అడిగే హక్కు లేదని ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ ఓటు వేస్తే మళ్లీ ప్రజలను పీక్కుతీంటారని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్‌తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని బలంగా నొక్కి చెబుతున్నారు.



## సీఎం రేవంత్ అన్న సైనికుడు వెలిచాల

సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలను కరీంనగర్ గడ్డపై అమలు చేస్తూ, పార్టీని విజయపథంలో నడిపిస్తున్న వెలిచాల రాజేందర్ రావు నిజంగా కాంగ్రెస్‌కు బలమైన స్తంభంగా మారారు. నాయకత్వం, వ్యూహం, కష్టపడే తత్వం ఉ మూడు కలిసి కరీంనగర్‌లో కాంగ్రెస్ పునర్ వైభవానికి బాటలు పడుతున్నాయి.



## ఢిల్లీలో ఉండే బీజేపీకి సంబంధమే లేదు..

ఢిల్లీలో ఉండే బీజేపీకి గల్లీలతో సంబంధమే లేదు.. గల్లీ సమస్యలు పరిష్కరించేంది కేవలం కాంగ్రెస్ అని వెలిచాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వారి ఓటు వేస్తే మురిగిపోతుందని చెబుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నా వారు గల్లీల్లో చేసేది ఏమి లేదని బాహటంగానే వివరిస్తున్నారు. గల్లీల్లో ఏ పని అయినా కాంగ్రెస్ ప్రభుత్వమే చేస్తుందని స్పష్టం చేస్తున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీని కార్పొరేషన్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో ప్రజలు ఆలోచనలో పడి కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.





# హ్యాట్సాఫ్ శీను!

(....'హాట్రిక్' విజయం వద్దనుకున్నవ్.!)

## కళంక రాజకీయాల నుంచి 'కడిగిన ముత్యం' వలె తప్పుకున్న నాయకుడు

- పదేళ్లపాటు ప్రజాసేవకు అంకితమైన 'కౌన్సిలర్-దంపతులు'
- పిల్లల భవిష్యత్తు దృష్ట్యా..రాజకీయాలు 'ఇక చాలు..' అంటూ విరమణ
- 'హాట్రిక్' అవకాశమున్నా.. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ఖర్చు భరిస్తామని వచ్చినా వద్దనుకున్నరు
- వార్డు ప్రజలు.. మళ్లీ మళ్లీ రావాల్సిందేనని ఆహ్వానం
- నామినేషన్లకు ఆఖరు రోజు వరకు 'గుండోజి శ్రీనివాస్' కోసం వెయిట్ చేసిన ఆశావాహులు
- 'ఆదర్శవంత నేత'పై 'నేటి సాక్షి' ప్రత్యేక కథనం



ప్రస్తుత రాజకీయ రంగం పదవుల కోసం పగలు, ప్రతీకారాలతో మలినమవుతున్న వేళ.. కోరుట్ల మున్సిపాలిటీ 27వ వార్డు మాజీ కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్ తీసుకున్న రాజకీయ విరమణ నిర్ణయం ప్రజాస్వామ్యంలో అరుదైన విలువలకు ప్రతీకగా నిలిచింది. పదవి కన్నా కుటుంబాన్ని, అధికారం కన్నా నిజాయితీని, రాజకీయ లాభాల కన్నా ప్రజల ప్రేమను ఎంచుకున్న ఆయన నిర్ణయం.. రాజకీయాలకతీతంగా చర్చనీయాంశంగా మారింది.కళంకిత రాజకీయాల నుంచి.. 'కడిగిన ముత్యం' వలె తప్పుకున్న నాయకుడవు నీవు 'హాట్రిక్' విజ యాన్ని వద్దకున్నవ్.! 'హాట్సాఫ్' అంటూ సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. పదేళ్లపాటు ప్రజాసేవకు అంకితమైన ఈ 'కౌన్సిలర్-దంపతులు' పిల్లల భవిష్యత్తు దృష్ట్యా.. రాజకీయాలు 'ఇక చాలు..' అంటూ రాజకీయ విరమణ ప్రకటించడం చర్చానీయాంశమైంది. 'హాట్రిక్' అవకాశమున్నా..బిఆర్ఎస్-బిజెపి-కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ఖర్చు భరిస్తామని వచ్చినా వద్దనుకున్నరు.వార్డు ప్రజలు.. మళ్లీ మళ్లీ రావాల్సిందేనని ఆహ్వానం పలికినా ససేమిరా అన్నారు.నామినేషన్లకు ఆఖరు రోజు వరకు 'గుండోజి శ్రీనివాస్' కోసం తను నామినేషన్ వేస్తాడేమో..బరిలో ఉంటే తాము బలైపోతామేమో అని 'ఆశావాహులు' ఆలోచనలో పడ్డారు.అన్నీ సిద్ధంగా ఉంచుకుని కూడా వెయిట్ చేసి..ఇక రాడని 'కన్ఫర్మ్' చేసుకుని ఇతరులు 'నామినేషన్' దాఖలు చేసి ఊపిరిపీల్చుకున్నారు.. దటీజ్ శీను.! ఆ 'ఆదర్శవంత నేత'పై ఈ ఆదివారం 'నేటి సాక్షి' ప్రత్యేక కథనం

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

## 'కడిగిన ముత్యం' వంటి 'కౌన్సిలర్-దంపతులు'

కోరుట్ల మున్సిపాలిటీలో 27వ వార్డు కౌన్సిలర్‌గా (తాజా మాజీ) ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన, రాజకీయాల్లో అరుదైన 'కడిగిన ముత్యం'లా ప్రకాశించారు. ఆయన భార్య 'గుండోజి మహేశ్వరి' (అంతకుముందు ఇది 18 వార్డు) గతంలో 'బిఆర్ఎస్' పార్టీ నుంచి కౌన్సిలర్‌గా ఐదేళ్ల పాటు అద్భుతమైన ప్రజాసేవ చేసి, ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారు.ఆ తర్వాత శ్రీనివాస్ 2020లో టిఆర్ఎస్ (ఇప్పుడు బిఆర్ఎస్) తరపున 27వ వార్డు నుంచి భారీ మెజారిటీతో గెలిచి, కౌన్సిలర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.తను రెండు పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహించినప్పటికీ..ఆయన ఎప్పుడూ పార్టీలకు అతీతంగా, అన్ని పార్టీల వారితో సత్సంబంధాలు పాటించి, ప్రజల సమస్యలపైనే దృష్టి పెట్టారు.! ప్రస్తుత రాజకీయాలు 'పాలోడు.. పగోడు.. దోస్తుగాడు.. పార్ట్‌నర్'.. అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు, తల్లిదండ్రులు, భాగస్వాములను కూడా మోసం చేసి పదవులు సాధిస్తున్న రోజులివి.!అలాంటి కుళ్లిపోయిన వ్యవస్థలో శ్రీనివాస్ ఒక్కడే భిన్నంగా నిలిచారు. "ఇంతవరకు చేసిన ప్రజాసేవ చాలు.. ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను" అని ప్రకటించి, అందరినీ ఆశ్చర్యపరిచారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎంతగానో ఒప్పించినా ..సున్నితంగా తిరస్కరించి, తన నిర్ణయంపై కఠినంగానే ఉన్నారు.ఆయన నిర్ణయానికి ప్రధాన కారణం ఎదుగుతున్న పిల్లల భవిష్యత్తు, కుటుంబ విలువలు, భార్య మాటను గౌరవించడం. "పదవి కోసం కుటుంబాన్ని బలిదానం చేయను" అనే సందేశం ఇచ్చారు. ఇది కేవలం రాజకీయ విరమణ కాదు ..ఒక ఆదర్శం, ఒక స్ఫూర్తి.!

### ప్రజాసేవే లక్ష్యంగా సాగిన దశాబ్ద కాలం

కోరుట్ల మున్సిపాలిటీ 27వ వార్డులో గుండోజి కుటుంబం ప్రజాసేవ చరిత్ర ఒక దశాబ్దం పాటు సాగింది. మొదటిగా గుండోజి మహేశ్వరి కౌన్సిలర్‌గా ప్రజల మన్ననలు పొందుతూ ఐదేళ్ల పాటు సేవలందించగా, అనంతరం గుండోజి శ్రీనివాస్ అదే బాటలో ప్రజల తరఫున బాధ్యతలు నిర్వర్తించారు. ఇది రాజకీయ వారసత్వం కాదు.. ప్రజల నమ్మకానికి వచ్చిన బాధ్యత. ప్రజా సమస్యలపై స్పందించే తీరుతో, ప్రతి ఇంటికీ చేరువయ్యే వ్యక్తిత్వంతో ఆయన వార్డు ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారు. పార్టీలకు అతీతంగా కొనసాగిన సత్సంబంధాలు కాంగ్రెస్ నుంచి, ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహించినప్పటికీ గుండోజి శ్రీనివాస్ ఎప్పుడూ పార్టీ రాజకీయాలకే పరిమితమవలేదు. పార్టీల మా ర్పు ఆయన మనస్తత్వంలో మార్పు తీసుకురాలేదు. అధికారంలో ఉన్నా, లేకపోయినా అన్ని పార్టీల నేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేశారు. అందుకే ఆయనను ఒక పార్టీ నాయకుడిగా కాకుండా... 'ప్రజల మనిషి'గా గుర్తించారు.

### పదవికంటే కుటుంబమే ప్రధానం

ఎదుగుతున్న పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, భార్య మాటకు గౌరవం ఇచ్చి రాజకీయాల నుంచి తప్పుకోవడం ద్వారా గుండోజి శ్రీనివాస్ కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా నిలిచారు. అధికార పదవులు తాత్కాలి కమైనవని, కుటుంబం శాశ్వతమని నమ్మే వ్యక్తిత్వానికి ఇది నిదర్శనం. రాజకీయాల్లో ఉండకపోయినా ప్రజలతోనే ఉంటా నన్న ఆయన మాటలు, ప్రజాసేవకు పదవులు అవసరం లేదని మరోసారి నిరూపించాయి.

### అభివృద్ధికి చిరునామాగా 27వ వార్డు

డ్రైనేజీలు, రహదారులు, మౌలిక వసతుల కల్పనలో గుండోజి శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. "చేద్దాం-చూద్దాం" అన్న మాటలకే పరిమితం కాకుండా, ప్రతి పనిని తన సమక్షంలో పూర్తి చేయిస్తూ వార్డు అభివృద్ధికి బాటలు వేశారు. ఒకప్పుడు పటేల్ రోడ్‌గా మాత్రమే గుర్తింపు పొందిన 27వ వార్డు, నేడు 'శ్రీనన్న వార్డు'గా ప్రజల నోట వినిపించడం ఆయన పని తీరుకు నిదర్శనం.

### విరమణ కాదు... విలువల విజయయాత్ర

రాజకీయ విరమణ ప్రకటించినా, ప్రజలతో అనుబంధాన్ని విడిచిపెట్టనని స్పష్టంగా చెప్పిన గుండోజి శ్రీనివాస్.. నిజాయితీతో జీవించడమే తన జీవిత విధానమని ప్రకటించారు. అవినీతి మార్గంలో బ్రతకలేనన్న ఆయన స్పష్టత, నేటి రాజకీయాలకు అవసరమైన నైతిక బాటను సూచిస్తోంది. ఈ నిర్ణయం ఒక వ్యక్తి వెనక్కి తగ్గడంగా కాదు.. ప్రజాస్వామ్యంలో విలువలు ఇంకా బతికే ఉన్నాయన్న నమ్మకంగా నిలిచింది. రాజకీయాలకు అతీతమైన నాయకత్వానికి చిరునామా గుండోజి శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయం రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం మాత్రమే కాదు.. ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకోవడమే. పదవి పోయినా విలువలు నిలిచినప్పుడు అదే నిజమైన విజయం.

**27వ వార్డు ప్రజలకే కాదు... కోరుట్ల రాజకీయ చరిత్రకే ఆయన ఒక ఆదర్శప్రాయుడని 'బల్లగుద్ది చెప్పొచ్చు.! వన్స్ అగైన్ 'హాట్సాఫ్'..శీను.!!**



## కుళ్లిపోయిన రాజకీయ వ్యవస్థపై మౌన తిరుగుబాటు



నేటి రాజకీయాల్లో పదవి కోసం కుటుంబ బంధాలే తాకట్టు పెట్టే పరిస్థితులు కనిపిస్తున్న వేళ, గుండోజి శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయం ఒక మౌన తిరుగుబాటుగా మారింది. పాలోడు-- పగోడు అన్న తేడా లేకుండా, సన్నిహితులకైనా వెన్నుపోటు పొడిచే రాజకీయ వాతావరణంలో. "ఇంతవరకు చేసిన ప్రజాసేవ చాలు... ఇక రాజకీయాలకు దూరంగా ఉంటాను" అని ప్రకటించడం వ్యవస్థకే గట్టి ప్రశ్నగా నిలిచింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఆహ్వానాలు వచ్చినప్పటికీ వాటిని సున్నితంగా తిరస్కరించడం ఆయన నైతిక స్థైర్యాన్ని చాటింది.



